జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 20 శుక్రవారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :288 వెల:రూ.1/- పేజీలు : 11

RNI No. TELTEL/2010/35558



Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



మల్లోకాలు మురిసేలా నీరంపల్లి కళ్యాణం

‘ తిలకించి పులకించిన భక్త జనం ‘

ఇందిరమ్మ బీమా నమోదు శిబిరం

- ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20, 21 తేదీల్లో ఆయా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల వారికి షెడ్యూల్ ప్రకటించడం జరిగింది. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించనున్నట్లు, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులు కుటుంబ పెద్ద ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు నామినీ వివరాలను సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని అర్హులైన ప్రజలందరూ ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకుని బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.

సాలూర, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు రూ.1.72 కోట్ల నిధుల ప్రతిపాదన

గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి అనుమతి..

గ్రామీణ పాలన బలోపేతమే లక్ష్యం



సిరికొండ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

- రైతులు పండించిన ధాన్యాన్ని రూ.3 వేల కంటే తక్కువకు విక్రయించవద్దు
- మరో రెండు మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోళ్లు ప్రారంభం
- రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సిరికొండ, ప్రజా జ్యోతి



రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, రైతులు తమ ధాన్యాన్ని రూ.3 వేల కంటే తక్కువ ధరకు విక్రయించవద్దని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.గురువారం సిరికొండ మండల కేంద్రంలో సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నేడు వరి ధాన్యానికి రికార్డు స్థాయిలో ధర లభిస్తోందన్నారు.

బాన్సువాడలో ప్రత్యేక సన్న బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

- సామాన్యులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం -జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

బాన్సువాడ, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):



సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని తక్కువ ధరలకు అందించడంతో పాటు బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలను నియంత్రించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలోని తిరుమల రైస్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్న బియ్యం విక్రయ కేంద్రాన్ని (స్పెషల్ రైస్ కౌంటర్) బుధవారం ఆయన ప్రారంభించారు.

బాన్సువాడ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేత

- సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
- బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.

కోటగిరి, నవంబర్ 19, ప్రజా జ్యోతి.

బాన్సువాడ నియోజకవర్గంలోని వేద మండలాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను బాన్సువాడ పట్టణ కేంద్రంలో తన నివాసం వద్ద గురువారం ఆరు మండలాల లబ్ధిదారులకు ఇళ్ల మజూరి పత్రాలను , సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.



సిరికొండ మండలంలో 504 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ: ఎమ్మెల్యే భూపతిరెడ్డి

- పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సిరికొండ ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా, ఎలాంటి పైరవీలకు తావులేకుండా సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.



సాలూర, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు రూ.1.72 కోట్ల నిధుల ప్రతిపాదన

గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి అనుమతి.. గ్రామీణ పాలన బలోపేతమే లక్ష్యం

బోధన్ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం కోసం రూ.1.80 కోట్ల నిధులు మంజూరు

విద్యార్థుల భద్రత, రక్షణకు పెద్దపీట.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు



సిరికొండ మండలంలో 504 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ: ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

గురువారం సిరికొండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మండల పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, 504 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిరికొండ మండలంలో కొత్తగా మంజూరైన 504 పింఛన్లలో 304 మంది వితంతువులు, 65 మంది ఒంటరి మహిళలు, 132 మంది దివ్యాంగులు, ముగ్గురు గీత కార్మికులు ఉన్నారని తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతర లబ్ధిదారులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం పింఛన్లు అందిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 వేల మందికి పైగా కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు కాగా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 3,500 మందికి పైగా కొత్తగా పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

ఇందిరాగాంధీ జయంతి రోజున సంక్షేమ పథకాల పంపిణీ ఆనందదాయకం

దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్యే అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణానికి, స్వాతంత్ర్య పోరాటానికి విశేష కృషి చేసిందన్నారు. అలాంటి ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి రోజున ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గత పదేళ్లలో పింఛన్ల పథకం కేవలం ప్రకటనలు, పేపర్లకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు పింఛన్లు అందించే ప్రక్రియను సమర్థవంతంగా కొనసాగిస్తోందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన పింఛన్ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత బాధ్యతతో కొనసాగిస్తోందని తెలిపారు. పింఛన్ల మంజూరులో కొంత ఆలస్యం జరిగినప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. పింఛన్ రానివారు అధైర్యపడవద్దని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. పాతవారికే పింఛన్లు ఇస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు దుర్మార్గమని అన్నారు.

ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించామని, ఇప్పటివరకు ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.13 వేల కోట్లకు పైగా చెల్లించిందన్నారు. గతంలో సన్నబియ్యం పంపిణీ చేయని వారు ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తే, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులతో పాటు గృహ అవసరాల కోసం కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, రెండో విడతలో మరో 2,500 ఇళ్ల నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీంతో మొత్తం 6,000 ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి పేదలకు అండగా నిలిచామని పేర్కొన్నారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, సొంత స్థలం లేని నిరుపేదలకు 75 గజాల స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పొందిన లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం తమకు ఎంతో సంతృప్తినిస్తోందన్నారు.

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాలకు ప్రతి ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున మూడు సంవత్సరాల్లో లక్ష్యానికి మించి మొత్తం రూ.79 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని వివరించారు. మహిళా సంఘాలు బస్సులను అద్దెకు తీసుకొని నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం పొందేలా అవకాశాలు కల్పిస్తున్నామని, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపార రంగాల్లోనూ మహిళలు రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల రైతులకు పంటలకు మంచి గిట్టుబాటు ధర లభిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి రూ.3 వేలకుపైగా ధర లభించే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో ముఖ్యమంత్రి సూచించిన పంటల విధానంపై కేటీఆర్, హరీశ్ రావు విమర్శలు చేశారని, ఇప్పుడు అదే విధానం వల్ల రైతులకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని రూ.3 వేల కంటే తక్కువ ధరకు విక్రయించవద్దని సూచించారు. రెండు రోజుల్లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనుందని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతును రాజు చేయడం అంటే కేవలం మాటల్లో చెప్పడం కాదని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతు కుటుంబాల్లో ఆర్థిక సంతోషం నింపడమేనని అన్నారు.

ఎల్‌నినో నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, రెండో పంటగా వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటికే భూగర్భ జలమట్టం తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. ఎల్‌నినో కారణంగా వ్యవసాయ పనులు తగ్గుతాయనే ఆందోళనతో కూలీలు ఇబ్బంది పడకుండా ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 100 నుంచి 150 రోజులకు పెంచినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూ.30 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరుతున్నప్పటికీ ఆశించిన సహకారం అందడం లేదన్నారు.సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా కొనసాగిస్తూ 2047 రైజింగ్ తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కేంద్రంలో గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమిటో స్థానిక ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడకుండా ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల గురించి మాట్లాడటం సరికాదన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయకుండా వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించాలని, స్థానిక ఎంపీ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం పోరాడాలని హితవు పలికారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా అమలు కాని అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని తెలిపారు.నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ఎర్రన్న, నాయకులు బాకారం రవి, ఉమ్మాజి నరేష్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు చందర్ నాయక్, దేగం నర్సారెడ్డి, గాదరి నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాన్సువాడలో ప్రత్యేక సన్న బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్-నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం తగ్గడం, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రతికూల ప్రభావం పడటం వంటి పరిణామాలతో సన్న బియ్యం ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించడంతో పాటు సామాన్యులకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.ఇందులో భాగంగా ధరలపై నిరంతర పర్యవేక్షణ చేపడుతూ ప్రత్యేక రైస్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కేంద్రంలో బహిరంగ మార్కెట్ ధరల కంటే తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. రేషన్ (ఎఫ్ ఎస్ సి) కార్డుదారులతో పాటు రేషన్ కార్డులు లేని అల్పాదాయ వర్గాల ప్రజలు సైతం ఈ కేంద్రం ద్వారా బియ్యం కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు స్పష్టం చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేక కౌంటర్‌లో బియ్యం ధరల వివరాలు:

బియ్యం రకం। కిలో ధర। 26 కిలోల బ్యాగ్ ధర బీపీటీ కొత్త బియ్యం। రూ.53। రూ.1,378బీపీటీ స్టీమ్ బియ్యం। రూ.64। రూ.1,664 ఆర్ఎన్ఆర్ కొత్త బియ్యం (తెలంగాణ సోనా)। రూ.64। రూ.1,664హెచ్ఎంటీ స్టీమ్ బియ్యం। రూ.72। రూ.1,872జై శ్రీరామ్ స్టీమ్ బియ్యం। రూ.78। రూ.2,028ప్రభుత్వ ఆదేశాల మేరకు బాన్సువాడలో ప్రత్యేక రైస్ కౌంటర్ ఏర్పాటు చేసేందుకు సహకరించిన తిరుమల రైస్ షాప్ నిర్వాహకుడు వెంకన్నను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, పలువురు అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.

సిరికొండ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

గురువారం సిరికొండ మండల కేంద్రంలో సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నేడు వరి ధాన్యానికి రికార్డు స్థాయిలో ధర లభిస్తోందన్నారు. రైతులకు బహిరంగ మార్కెట్‌లోనే మంచి గిట్టుబాటు ధర లభిస్తుండటంతో ముందుచూపుతో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించలేదన్నారు. అయితే ప్రస్తుతం వ్యాపారులు కుమ్మక్కై రైతులకు తక్కువ ధర చెల్లించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోందని, ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వమే రంగంలోకి దిగి ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మరో రెండు మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపడతామని వెల్లడించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

రూ.2,960 ప్రభుత్వ మద్దతు.. రైతులకు రూ.3 వేలకు పైగా ధర

ప్రస్తుతం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2,460 కాగా, అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ కలిపి మొత్తం రూ.2,960 ప్రభుత్వం చెల్లిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాల కారణంగా బహిరంగ మార్కెట్‌లో కూడా ధాన్యానికి రూ.3 వేలకుపైగా ధర లభిస్తోందన్నారు.రైతులు తొందరపడి తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని, క్వింటాలుకు రూ.3 వేల కంటే తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, బోనస్‌తో పాటు మార్కెట్‌లో లభిస్తున్న మెరుగైన ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వారి కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులు దళారులు, వ్యాపారుల ఒత్తిడికి తలొగ్గకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాలూర, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు రూ.1.72 కోట్ల నిధుల ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి

బోధన్:

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు స్థానిక పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిజామాబాద్ జిల్లాలోని 37 గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి అనుమతి లభించింది. ఇందులో భాగంగా బోధన్ నియోజకవర్గ పరిధిలోని సాలూర, ఎడపల్లి, నవీపేట్ మండలాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం మొత్తం రూ.1 కోటి 72 లక్షల నిధులను ప్రతిపాదించారు.మండలాల వారీగా సాలూర మండలానికి రూ.52 లక్షలు, ఎడపల్లి మండలానికి రూ.60 లక్షలు, నవీపేట్ మండలానికి రూ.60 లక్షల చొప్పున నిధులు ప్రతిపాదించారు.గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు అందుబాటులోకి వస్తే గ్రామసభల నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వివిధ పరిపాలనా సేవలు మరింత సులభతరం కానున్నాయి. ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేసేందుకు కూడా ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి ఆయా మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. నూతన పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు సౌకర్యవంతంగా మారనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాలూర, ఎడపల్లి, నవీపేట్ మండలాలకు రూ.1.72 కోట్ల నిధుల ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి

బోధన్:

బోధన్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం కోసం మొత్తం రూ.1,80,25,000 నిధులు మంజూరు చేసింది.

మండలాల వారీగా మంజూరైన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి.

బోధన్ మండలానికి రూ.25,25,000, సాలూర మండలానికి రూ.49,75,000, నవీపేట్ మండలానికి రూ.75,25,000, రెంజల్ మండలానికి రూ.30 లక్షల చొప్పున నిధులు కేటాయించారు.ఈ నిధులతో జెడ్పీహెచ్ఎస్, యూపీఎస్, కేజీబీవీ పాఠశాలలు, ఎస్సీ హాస్టళ్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.ప్రహరీ గోడల నిర్మాణం పూర్తయితే పాఠశాలల ఆవరణలో విద్యార్థులకు మరింత భద్రత కలగడంతో పాటు పాఠశాలల పరిరక్షణకు దోహదపడనుంది. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యనభ్యసించేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. బోధన్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి పలువురు హృదయపూర్వక కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

బాన్సువాడ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేత.



. ఈ సందర్భంగా వర్ని, చందూర్, మోస్రా, కోటగిరి ,పోతంగల్ ,రుద్రూర్ మండలాల పరిధిలోని 621 మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు మరియు బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని 179 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.53.69 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన పోచారం శ్రీనివాసరెడ్డి ,బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండల కేంద్రంలోని జనరల్ ఫంక్షన్ హాల్లో 6 మండలాల వర్ని:151, కోటగిరి: 101, పోతంగల్:96, రుద్రూర్:195,చందూర్:26, మోస్రా:52) 612 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద నియోజకవర్గానికి చెందిన 179 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మొత్తం రూ.53,69,000/- (53 లక్షల 69 వేల రూపాయల) విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సల అనంతరం ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పాటునందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

మండలాల వారీగా జవీ=ళీ లబ్ధిదారుల వివరాలు:

బాన్సువాడ పట్టణం: 19 మంది లబ్ధిదారులకు రూ.5,02,500/- బాన్సువాడ గ్రామీణ మండలం: 25 మంది లబ్ధిదారులకు రూ.7,62,000/- నస్రుల్లాబాద్ మండలం: 15 మంది లబ్ధిదారులకు రూ.5,10,500/- బీర్కూర్ మండలం: 14 మంది లబ్ధిదారులకు రూ.5,19,000/- కోటగిరి మండలం: 10 మంది లబ్ధిదారులకు రూ.2,70,000/- పోతంగల్ మండలం: 18 మంది లబ్ధిదారులకు రూ.5,76,500/- రుద్రూర్ మండలం: 14 మంది లబ్ధిదారులకు రూ.2,01,500/- వర్ని మండలం: 40 మంది లబ్ధిదారులకు రూ.12,74,500/- చందూర్ మండలం: 11 మంది లబ్ధిదారులకు రూ.4,48,500/- మోస్రా మండలం: 12 మంది లబ్ధిదారులకు రూ.2,90,000/- ఇతరులు: ఒక లబ్ధిదారునికి రూ.14,000/- మొత్తం: 179 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.53,69,000/- విలువైన చెక్కుల పంపిణీ.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు వీర మండలాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తిరుపతిలో కలెక్టర్ ప్రత్యేక పూజలు.. భక్తుల సౌకర్యాలపై ఆరా

ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచన

బీర్కూర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ తెలంగాణ తిరుపతి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆలయ నిర్వహణ, భక్తుల రాకపోకలు, దర్శన ఏర్పాట్లు, ఇతర వసతుల గురించి ఆలయ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ స్వామివారి దర్శనానికి ఎంతమంది భక్తులు వస్తున్నారు? అన్నదాన కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహిస్తున్నారు? ప్రత్యేక పూజలు, పండుగల సమయంలో భక్తుల రద్దీ ఏ విధంగా ఉంటుందనే అంశాలపై వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. అలాగే ఆలయంలో లడ్డూల తయారీ విధానం, ప్రసాదాల పంపిణీ, భక్తులకు అందిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. ఆలయ ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు





భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక పూజలు, పండుగలు, ఇతర ముఖ్యమైన సందర్భాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు దర్శనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వేద పండితులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వికర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ సవాయిసింగ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

వన్నెల్ (బి)గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 19:

బాల్కొండ మండలంలో కేంద్రంలోని వన్నెల్ (బి) గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బక్కూరి వినోద, వార్డు సభ్యులు రాజుల రామనాథం కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ సభ్యుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ జిపిఓ సాగర్లు పాల్గొన్నారు.



కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 19 :

బాల్కొండ మండల కేంద్రంలోని 16 మంది ఆడపడుచులకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం బాల్కొండ మండల కేంద్రానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను సర్పంచి,కాంగ్రెస్ నాయకులు,అధికారుల చేతుల మీదుగా 16 కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల కోసం కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఒక్కొక్క లబ్ధిదారులకు రూ1,00116/ లక్ష ఒక వంద పదహారు రూపాయలు చొప్పున అందజేయడం జరిగిందని వారు తెలిపారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పేద కుటుంబాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక తోబుట్టువుగా ప్రతీ ఒక్క ఆడపడుచుకు లబ్ధి చేకూరుతుందని వారు తెలిపారు.లబ్ధిదారులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచి గాండ్ల రాజేష్, ఉపసర్పంచి గాండ్ల రాజేందర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి మోహన్, బాల్కొండ పట్టణ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్,జిల్లా కార్యదర్శిలు మహమ్మద్ యూనిస్,మండల కార్యదర్శిలు పుప్పాల విద్యాసాగర్, పుల్లాయి



నవీన్ కుమార్, సయ్యద్ రియాజ్ అలీ, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రవి,మండల కార్యదర్శి దోన్పాల్ సాయన్న,మాజీ సర్పంచి తౌట్ గంగాధర్,వార్డు సభ్యులు పిట్ల సాయి చరణ్ తేజ, ఫాజిల్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్,మైనార్టీ నాయకులు షేక్ జావీద్,షేరు, పిప్పేరా అశోక్,రెవెన్యూ,గ్రామ పంచాయతీ ఆఫీసర్ లు, రాజేష్ లక్ష్మీ నారాయణ, అధికారులు,కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతి

- ఇద్దరు పిల్లలకు తీరని విషాదం..

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

ఇందల్వాయి,(ప్రజా జ్యోతి) నవంబర్ 19:



ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. రోజువారీగా తాటి చెట్లు గీసుకుంటూ జీవనం సాగించే కిషోర్ గౌడ్ (52) గురువారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతిరోజు మాదిరిగానే కల్లు గీయడానికి వెళ్లిన కిషోర్ గౌడ్ తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న ఆయన మృతితో ఇద్దరు పిల్లలు దిక్కులేనివారయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, వీడీసీ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. సమాచారం అందుకున్న ఎస్సై సుమలత సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమలత తెలిపారు.

బాల్కొండలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 19:

బాల్కొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో గురువారం బాల్కొండ పట్టణ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాధారణ నాయకత్వ పటిమతో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఉక్కు మహిళ, భారతదేశ తొలి మహిళా ప్రధానిగా పేరు ప్రతిష్టలు తీసుకవచ్చిశీదని,ఆమె చేసిన సేవలు వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు చాట్ల నరేష్,జిల్లా కార్యదర్శిలు మహమ్మద్ యూనిస్, సంజీవ్ గౌడ్,మండల కార్యదర్శిలు పుప్పల విద్యాసాగర్, పుల్లాయి నవీన్ కుమార్,సయ్యద్ రియాజ్ అలీ,మండల ఉపాధ్యక్షుడు గడ్డం రవి,మండల కార్యదర్శులు పిట్ల దయాకర్,దోన్పాల్ సాయన్న,మార పురుషోత్తంశీ,బండి మల్లేష్ యాదవ్,జక్క పద్మారావు,మాజీ సర్పంచి తౌట్ గంగాధర్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్,మాజీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్, మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,కాంగ్రెస్ నాయకులు నానం నరేష్, పిప్పేరా అశోక్, తదితరులు పాల్గొన్నారు



బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఇందల్వాయి, (ప్రజా జ్యోతి)నవంబర్ 19:

బాలల హక్కుల పరిరక్షణ బాధ్యతను మనందరం స్వీకరిద్దామని సాధన ఎన్జీవో ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్‌ను కలిసి బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. బాలికలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు బాధిత బాలికలకు అండగా నిలిచి సహకరించాలని పేర్కొన్నారు. బాల్యవివాహాలను అరికట్టడం, బాలల అక్రమ రవాణాను నిరోధించడం, బాలలందరికీ వారి హక్కులు సంపూర్ణంగా అందేలా కృషి చేయడం తమ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. తెలంగాణలోని కామారెడ్డి, వికారాబాద్, నిజామాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, పెద్దపల్లి తదితర జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్, సూపర్వైజర్ సమాధానం, ఆశా వర్కర్ జ్యోతి, సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ డి. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రైతు సేవే లక్ష్యం.. ఎడపల్లి సహకార సంఘం నూతన చైర్మన్‌గా హన్మంత్ రెడ్డి

సంఘం అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎడపల్లి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

ఎడపల్లి సహకార సంఘం నూతన చైర్మన్‌గా గాంధారి హన్మంత్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధికారులు, సిబ్బంది, పాలకవర్గ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సహకార సంఘం ద్వారా రైతులకు అందాల్సిన సేవలను సకాలంలో అందించేలా కృషి చేస్తానని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పాలకవర్గ సభ్యులు, అధికారుల సమన్వయంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



నల్లూరులో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, ప్రజాజ్యోతి నవంబర్ 19

ముప్కాల్ మండలంలోని నల్లూరు గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు గురువారం చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు గ్రామ ప్రజాప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో తమ కుమార్తెల వివాహాలు నిర్వహించలేని కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బర్కం గంగాధర్, ఉప సర్పంచ్ బర్కం లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు అక్కవత్రి ప్రవీణ్, చెన్న గంగారం, చిలివేరి రాజు, పిండి రాజేశ్వర్, జీపీఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పులిహోర పంపిణీ

భీంగల్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన నింబాచల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి మాత అన్నసత్రం ఆధ్వర్యంలో గురువారం భక్తులకు పులిహోర పంపిణీ చేశారు.కల్యాణోత్సవానికి జిల్లా నలుమూలలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం భీంగల్ బస్టాండ్ వద్ద వాసవి సంఘం సభ్యులు పులిహోర ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనవాయితీగా వస్తోందని, ప్రతి ఏటా తమ వంతు సేవగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాల్లో భక్తి పాటలతో అలరించిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం

భక్తి పారవశ్యంలో మునిగిన భక్తులు

ఇందల్వాయి (, ప్రజా జ్యోతి) నవంబర్ 19:

భీంగల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ లింబాద్రిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో భక్తి పాటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాబృందం సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కళాబృందం సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆలపించిన పాటలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని నింపాయి. లింబాద్రిగుట్టకు విచ్చేసిన భక్తులు భక్తి పాటలను ఆసక్తిగా ఆలకిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి ఆశీస్సులతో భక్తుల కుటుంబాల్లో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ కళాబృందం సభ్యులు తమ గానంతో భక్తులను అలరించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తి పాటల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



22న జరిగే అగ్గు ఎర్రన్న సంతాప సభను విజయవంతం చేయండి

జిల్లా ఉపాధ్యక్షులు చంద్రపు సాయగౌడ్

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 19

ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రజల మనిషి అమరుడు అగ్గు ఎర్రన్న సంతాప సభను మోపాల్ మండల కేంద్రంలో ఈనెల 22న ఆదివారం రోజున జిల్లా కార్యవర్గం తరఫున నిర్వహిస్తున్నామని సభను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు సంఘ కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని అఖిల భారత రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రపు సాయగౌడ్ కోరారు. తేదీ 19 .11 .2026 న ఇందల్వాయి మండల కేంద్రంలో నీ ఇందల్వాయి గ్రామంలో గొల్ల రాంబాబు. ముని పుష్ప. రాజన్న. పెద్ద సాయిలు. పోశెట్టి. మునువరి బేగం. లక్ష్మి. సావిత్రి ఈ పోస్టర్స్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ ఉపాధ్యక్షులు తో కలిసి పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం సాయగౌడ్ మాట్లాడుతూ ఎర్రన్న జీవితకాలం రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడని వారన్నారు ,వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టలకు వ్యతిరేకంగా ,రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరలు కల్పించాలని ,ఎమ్మెస్పీ మద్దతు ధరల్లో చట్టాన్ని పార్లమెంట్లో అమలు చేయాలని ,ఇటీవల తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లుల వల్ల రైతులు మోయలేని కరెంటు బిల్లును డ్రాప్ ఆఫ్ చార్జీల పేరుతో నిలదీస్తూ విధానాలను రద్దు చేయాలని తదితర డిమాండ్స్ అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడని వారు అన్నారు. భూములకు నీళ్ళు లేకపోతే పంటలు పండవని భావించిన ఎర్రన్న తానున్న ప్రాంతానికి మంచిప్ప 21వ ప్యాకేజీ పనులను తగిన నిధులు కేటాయించి పూర్తి చేయాలని పోరాటాలు నిర్వహించాలని అన్నారు .ఎర్రన్న పోరాటాలను స్మరించుకుని బలమైన రైతు ఉద్యమం నిర్మించడమే ఘనమైన నివాళి అన్నారు . అందుకని 22న జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన నిర్వహించే సంతాప సభకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గు చిన్నయ్య, న్యూడెమోక్రసీ రూరల్ సహాయ కార్యదర్శి రాంబాబు రాజన్న సాయిలు పోశెట్టి మునువారి బేగం సావిత్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు



పెన్షన్ల లెక్కల్లో కాంగ్రెస్ ప్రచార ఆర్భాటం!

- 246 పాత పెన్షన్లు తొలగించి.. 354 కొత్త పెన్షన్లు ఇచ్చారు....
- ఏర్గట్ల మండలంలో పెరిగిన కొత్త పెన్షన్లు 108 మాత్రమే..
- ప్రజాధనం ప్రచారానికి వృథా చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం విమర్శ

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:

పెన్షన్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, ఏర్గట్ల మండలంలో వాస్తవ లెక్కలు చూస్తే ఆ ప్రచారానికి భిన్నమైన పరిస్థితి కనిపిస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న పెన్షన్ల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం పెరిగిన సంఖ్య చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్గట్ల మండలంలో 3,636 మందికి పెన్షన్లు అందించగా, సెప్టెంబర్ 26 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం 3,390 పెన్షన్లు మాత్రమే అందించిందని తెలిపారు. దీంతో 246 మంది లబ్ధిదారులకు పెన్షన్లు నిలిచిపోయాయని ఆరోపించారు. మరోవైపు కొత్తగా 354 మందికి పెన్షన్లు మంజూరు చేయడంతో, తొలగించిన పెన్షన్ల సంఖ్యను మినహాయిస్తే మండలంలో నికరంగా పెరిగింది కేవలం 108 పెన్షన్లు మాత్రమేనని వివరించారు.కొత్తగా మంజూరైన పెన్షన్లకు సైతం గతంలో అందించిన రూ.2,000 మొత్తమే ఇస్తున్నారని, పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కొత్త పెన్షన్ల పంపిణీ పేరుతో పండగలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. 246 మంది పేదల పెన్షన్లు తొలగించి, 354 మందికి కొత్తగా పెన్షన్లు ఇచ్చిన నేపథ్యంలో, నికరంగా 108 పెన్షన్లు మాత్రమే పెరిగినప్పుడు ఇంతటి ప్రచార ఆర్భాటం ఎందుకని రాజపూర్ణానందం ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న లెక్కలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.



రైతు కష్టాలకు కడగండ్లు: రహదారులపైనే పంట...

దళారుల చేతిలో బతుకులు!

- చేతికొచ్చిన పంటకు దిక్కులేక అన్నదాత ఆవేదన
- కొనుగోలు కేంద్రాల ఆలస్యంతో సిండికేట్‌గా మారిన వ్యాపారులు
- మద్దతు ధర దక్కక... రోడ్లపైనే ధాన్యం ఆరబోత

ఇందల్వాయి , నవంబర్ 19,

(ప్రజా జ్యోతి):

ఆరుగాలం చెమటోడ్చి పండించిన బంగారం లాంటి వరి పంట చేతికొచ్చినా, దానిని అమ్ముకోవడానికి రైతులు పడుతున్న నరకయాతన వర్ణనాతీతం. ఇందల్వాయి మండల పరిధిలో ఎటుచూసినా రోడ్లపై పేరుకుపోయిన వడ్ల కుప్పలే దర్శనమిస్తున్నాయి. పంట విక్రయానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, కొనుగోలు చేసేవారు లేక అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

కొనుగోలు కేంద్రాల జాప్యం... రైతులకు శాపం

ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. కేంద్రాల ఏర్పాటుకు అధికారులు సవాలక్ష నిబంధనలు, కొర్రీలు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రాలు ప్రారంభమైతేనే విక్రయాలు సజావుగా సాగుతాయని, అప్పటివరకు ఆరుబయట



ఉన్న పంటను కాపాడుకోవడం తమకు భారంగా మారిందని వారు వాపోతున్నారు.

దళారుల దోపిడీకి బలవుతున్న అన్నదాత

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల విషయంలో జాప్యం చేస్తుండటాన్ని ప్రైవేట్ వ్యాపారులు, దళారులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. వ్యాపారులంతా సిండికేట్‌గా మారి, రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకే ధాన్యాన్ని అడుగుతున్నారు. పెట్టుబడులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో తక్కువ ధరకు అమ్ముకోవడం వల్ల తాము నిండా మునిగిపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రహదారులపై ధాన్యం... ప్రయాణికులకు నరకం

మరోవైపు సరైన కళ్లాలు లేకపోవడంతో, చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు రహదారులపైనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. దీనివల్ల అటుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై ధాన్యం కుప్పలు ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఒకవైపు పంటను కాపాడుకోవాలనే రైతు ఆరాటం, మరోవైపు ప్రయాణికుల ఇబ్బందులు నెలకొన్నాయి.



ప్రభుత్వం మౌనం వీడాలి...

"ఇప్పటికైనా ప్రభుత్వం మౌనం వీడి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి" అని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు. దళారుల దోపిడీ నుండి తమను కాపాడి, మద్దతు ధరకు త్వరితగతిన ధాన్యాన్ని సేకరించి ఆదుకోవాలని అన్నదాతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతు ఆవేదన...

ప్రభుత్వ అలసత్వం వలన కొందరు సిండికేట్ గా మారి రైతులను రోజుకు ఒక్క రేటు ప్రకటిస్తూ రైతులను మోసం చేస్తున్నట్లు మండల కేంద్రంలోని పాటి తాండ గ్రామానికి చెందిన యువరైతు లావుడియా అశోక్ ఆవేదన.

రేవంత్ రెడ్డి సర్కార్ కు ఎన్నికలలో ఇచ్చిన హామీలపై నిలదీసిన బి ఆర్ ఎస్ నాయకులు

మోర్తాడ్,నవంబర్19(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మోర్తాడ్ ఉమ్మడి మండలల దీ=నా పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా ,రాజా పూర్ణానందం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కారు కు సూటిగా ప్రశ్నలు సంధించడం జరిగింది.పాత 2 వేల పెన్షన్ ఇచ్చి ఇందిరమ్మ సంబరాల ?మరి ఎన్నికల్లో ఇచ్చిన 4 వేల పెన్షన్ మాటేది? దాని అమలేది.మోర్తాడ్ మండలంలో గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు.. 7,414వజ్ 26 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించి ఇచ్చిన పెన్షన్లు ... 6,964అంటే కాంగ్రెస్ తీసేసిన పెన్షన్లు .. 450ఇప్పుడు కాంగ్రెస్ కొత్తగా ఇస్తున్న పెన్షన్లు... 532అంటే... 450 తీసేసి 532 పెడుతున్నారు అంటే... మోర్తాడ్ మండలంలో అదనంగా పెరిగిన పెన్షన్లు కేవలం 82 మాత్రమే (+82) .. అదీ ఇస్తున్నది పాత రూ. 2000 వేలే మరి మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 6 గ్యారెంటీ లో భాగంగా 57 సం. నిండిన వృద్దులకు 4000 వేలువికలాంగులకు 5000 వేలు18 సం. నిండిన ప్రతి మహిళ కూ 2500 వందలుఇస్తానని చెప్పి 3 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ ఇప్పుడు కొత్తగా ఇచ్చే వారికి కేవలం 2 వేలు ఇస్తే గొప్పతనం ఏముంది? పాత వారితో కలిసి కొత్తవారికి ఈనెల తో పాటు 4 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాము.అలాగే 57 సంవత్సరాలు నిండిన వృద్దులకు కొత్తగా 4 వేలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ మాత్రానికేపెన్షన్ల పండగలు, మంత్రుల మీటింగ్ లు , 8 మండలాల్లో అధికారుల/ కాంగ్రెస్ నాయకుల మీటింగ్ లు .. కొత్త పెన్షన్



లకయ్యే డబ్బుల కంటే ప్రచారానికే ఎక్కువ ప్రజల ధనం ఖర్చవుతుందన్న సంగతి నిజమా కాదా? ప్రజల కు ఇచ్చిన హామీ మేరకు 2వేలు కాదు 4వేలు వికలాంగులుకు 5 వేలు ప్రతి మహిళ కూ 2500 పెన్షన్ మంజూరు చేయాలని, డిమాండ్ చేస్తున్నాము. కానీ పక్షంలో త్వరలో నే ప్రజల తరపున పోరాడడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. .ఇట్టి కార్యక్రమంలో ఎరుగట్ల మాజీ జడ్పీటిసి రాజేస్వర్ మోర్తాడ్ మాజీ వైస్ ఎంపీపీ తొగిటి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పాపాయి పవన్ గోపిడీ సత్యనారాయణ ఇంతియాజ్ మాజీ ఎంపీటీసీ మధు యూసుఫ్ మహిపాల్ భూమారెడ్డి సందీప్ అశోక్ శ్రీను రాజారెడ్డి సంజాయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హుల పేర్లు తొలగించి పెన్షన్ల పంపిణీలో అన్యాయం చేస్తున్నారు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 19:

కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరులో అర్హులైన లబ్ధిదారుల పేర్లను తొలగిస్తూ అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలో 8,434 మంది లబ్ధిదారులు నెలవారీగా పెన్షన్లు పొందేవారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య తగ్గుతూ వస్తోందని, 2026 సెప్టెంబర్ నాటికి 7,941 మందికి మాత్రమే పెన్షన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గతంలో పెన్షన్లు పొందుతున్న వారిలో 493 మంది పేర్లు తొలగించారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా 415 మందికి పెన్షన్లు మంజూరు చేసినప్పటికీ, గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ఇప్పటికీ 78 మంది తక్కువగా పెన్షన్లు పొందుతున్నారని వివరించారు. కొత్త పెన్షన్ల పంపిణీ పేరుతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారం చేసుకోవడం కంటే, గతంలో పెన్షన్లు పొందుతున్న అర్హులందరికీ తిరిగి పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, బీడీ కార్మికులు, గీత కార్మికులకు రూ.4 వేల చొప్పున, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500, అవ్వకు, బాబుకు ఇద్దరికీ పెన్షన్



ఇస్తామన్న హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కమ్మర్‌పల్లి ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంటికంటి నరేందర్, నాగపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజన్న, నాయకులు తైద సాయన్న, బుస్సాపురం రాజశేఖర్, తెడ్డు రాజన్న, కొత్తపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ లో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 19:

బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందర గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పైన బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహణం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడమని హెచ్చరించారు.మరోసారి సీతక్క పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు



నీటి సంరక్షణ పై విద్యార్థి విద్యార్థులకు అవగాహన సదస్సు

పీఎం శ్రీ బాల్కొండ జిల్లా ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు

నీటి ప్రతి బొట్టూ విలువైనదే.. నీటిని పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 19:

బాల్కొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు ఎల్‌నినో ప్రభావంతో రానున్న వేసవిలో తాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, నీటి ప్రాధాన్యతను గుర్తించి ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో విద్యార్థులకు నీటి సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ, నీరు మానవ మనుగడకు అత్యంత విలువైన సహజ వనరని, నీరు లేనిదే జీవం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గి, శ్రీరాంసాగర్ వంటి ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో తాగునీటి అవసరాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ తదితర అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా ప్రతిరోజూ ఉదయం ప్రార్థనా సమయంలో కనీసం ఒక నిమిషం పాటు నీటి సంరక్షణ,ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు, వేసవిలో తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రత్యేక సందేశం అందించనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు:నీటిని అవసరమైనంత మాత్రమే వినియోగించాలి.ఉపయోగించిన వెంటనే కుళాయిలను పూర్తిగా మూసివేయాలి.ఎక్కడైనా నీటి లీకేజీలు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలి.పళ్లు తోముకునేటప్పుడు, స్నానం చేసేటప్పుడు, చేతులు కడుక్కునేటప్పుడు నీటిని వృథా



చేయకూడదు.వర్షపు నీటిని ఒడిసిపట్టే విధానం, ఇంకుడు గుంతల ప్రాధాన్యతను తెలుసుకోవాలి.ఇంట్లోనూ, పాఠశాలలోనూ నీటి పొదుపు అలవాట్లను పాటిస్తూ కుటుంబ సభ్యులకు, సమాజానికి అవగాహన కల్పించాలి.రానున్న పది నెలల పాటు, అంటే ఆగస్టు 2027 వరకు ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ నీటి వినియోగాన్ని కనీసం 20 శాతం తగ్గించుకునే దిశగా కృషి చేయాలని జలమండలి సూచించిన విషయాన్ని విద్యార్థులకు వివరించారు.

నీటి సంరక్షణ ప్రతిజ్ఞ:

"నీరు మన జీవనాధారం. ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావిస్తాను. నీటిని వృథా చేయను. ఇతరులను వృథా చేయనివ్వను. నీటి సంరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తాను."అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.చిన్నతనం నుంచే పిల్లల్లో నీటి పొదుపు పట్ల బాధ్యతాయుతమైన అలవాట్లు పెంపొందిస్తే, ఆ సందేశం వారి కుటుంబాల ద్వారా సమాజమంతటికీ చేరుతుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు."నీటిని కాపాడితేనే భవిష్యత్తును కాపాడగలం. ఈరోజు మనం ఆదా చేసే ప్రతి నీటి బొట్టూ రేపటి తరాలకు జీవనాధారం" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లకు అంతులేని జాప్యం.. ప్రజలకు తప్పని తిప్పలు!

22-ఏ జాబితా నుంచి ఎన్ఓసీల వరకు అడుగడుగునా అడ్డంకులు.. స్లాట్ బుకింగ్ చేసినా సమయానికి పూర్తికాని ప్రక్రియ

బోధన్:

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నెలకొన్న పలు సమస్యలు ఆస్తుల కొనుగోలుదారులు, విక్రయదారులు, సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. భూములు, ప్లాట్లు, ఇళ్ల రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయాలకు వస్తున్న ప్రజలు వివిధ నిబంధనలు, సాంకేతిక సమస్యలు, అనుమతుల పేరుతో రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకున్నప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సకాలంలో పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్లు, ఎన్ఓసీల జారీ, ఆన్‌లైన్ వివరాల నమోదు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి.

22-ఏ జాబితాతో ఆస్తుల యజమానులకు ఇబ్బందులు

22-ఏ నిషేధిత జాబితాలో నమోదైన సర్వే నంబర్ల పరిధిలోని భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం ప్రధాన సమస్యగా మారింది. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న భూములకు, గతంలో రిజిస్ట్రేషన్లు జరిగిన ఆస్తులకు సైతం నిషేధిత జాబితా సమస్యలు ఎదురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న సర్వే నంబర్ల పరిధిలోని వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లకు కూడా ఆటంకాలు ఎదురవుతున్నాయి. మున్సిపాలిటీ లేదా సంబంధిత స్థానిక సంస్థల అనుమతులతో నిర్మాణాలు చేపట్టినప్పటికీ రిజిస్ట్రేషన్ సమయంలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని ఆస్తుల యజమానులు చెబుతున్నారు.

ఎన్ఓసీలు, స్లాట్ బుకింగ్‌లోనూ జాప్యం

ఎన్ఓసీల కోసం దరఖాస్తు చేసుకున్నవారు వాటి జారీ ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్ సాంకేతిక సమస్యలు, దస్తావేజుల్లో మార్పులు, సవరణలు వంటి అంశాలు కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేస్తున్నాయి. ముందుగా నిర్ణయించిన స్లాట్ సమయానికి సేవలు అందకపోవడంతో ఇతర పనులు వదులుకుని



వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు స్పందించాలి

రిజిస్ట్రేషన్ శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. 22-ఏ జాబితాలోని ఆస్తుల వివరాలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి అర్హత ఉన్న ఆస్తుల సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎన్ఓసీ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రిజిస్ట్రేషన్ సాధ్యం కాని సందర్భాల్లో అందుకు గల కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. బోధన్ ప్రాంతంలో నెలకొన్న ఈ సమస్యలపై జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రత్యేక సమీక్ష నిర్వహించి పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనల అమలుతో పాటు ప్రజలకు అనవసర ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తండ్రికి తనయుడి అభినందన

పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన గాంధారి అద్విత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి

ఎడపల్లి నవంబర్ 19 (ప్రజాజ్యోతి).

ఎడపల్లి నూతన సహకార సంఘం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గాంధారి హన్మంత్ రెడ్డిని ఆయన తనయుడు గాంధారి అద్విత్ రెడ్డి, సోదరుడి తనయుడు హర్షిత్ రెడ్డి లు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. గురువారం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తండ్రిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించాడు. ఈ సందర్భంగా తండ్రి నూతన బాధ్యతలు చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించాడు. తండ్రి బాధ్యతలు చేపట్టిన వేళ తనయుడు అభినందనలు తెలపడం అక్కడ ఆత్మీయతను నింపింది.



మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి

109 వ సందర్భంగాలిఘన నివాళులు

కోటగిరి, నవంబర్ 19, ప్రజా జ్యోతి.

మాజీ ప్రధాని భారత రత్న శ్రీమతి ఇందిరాగాంధీ గారి 109 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బాన్సువాడ నియోజక వర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ,ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్గా శ్రీ కాసుల బాలరాజు , మాజీ ప్రధాని భారత రత్న శ్రీమతి ఇందిరాగాంధీ గారి 109 వ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , మరియు ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాలరాజు ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ గారు దేశంలో అనేక సంస్కరణలు అమలు చేశారని అదేవిధంగా 1969 లో 14 బ్యాంక్ లను జాతీయం చేశారని అన్నారు.1974 లో పొఖ్రాన్ వద్ద అణు పరీక్షలు నిర్వహించిన ఘనత ఆమెకే దక్కింది అని అన్నారు. హరిబీ హటావో అని నినాదం ఇచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సీతక్కపై ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు

మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ప్రశాంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 19 :

మంత్రి దనసరి సీతక్కను ఉద్దేశించి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ప్రశాంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సామాన్య స్థాయి నుంచి తన కష్టంతో ఎదిగి రాష్ట్ర మంత్రిగా ప్రజలకు సేవలందిస్తున్న సీతక్కపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మహిళా మంత్రిని, గిరిజన నాయకురాలిని గౌరవించాల్సిన కనీస సంస్కారం లేకుండా వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం తగదన్నారు. సీతక్క రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ, పోరాట పటిమ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమని, అయితే వ్యక్తిగతంగా అవమానించే వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదన్నారు. ప్రశాంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని సీతక్కకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రేమ వివాహం.. పోలీసులను ఆశ్రయించిన జంట

ఎనిమిది నెలల క్రితం పెళ్లి చూపులు.

పెద్దల నిరాకరణతో ప్రేమ పెళ్లి

ఎడపల్లి:

ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంట రక్షణ కోసం ఎడపల్లి పోలీసులను ఆశ్రయించింది. ఎడపల్లి గ్రామానికి చెందిన యువకుడు, బాన్సువాడ మండలం తిర్మలాపూర్‌కు చెందిన యువతి బోధన్‌లోని ఆర్యసమాజ్‌లో వివాహం చేసుకుని అనంతరం ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు ఎనిమిది నెలల క్రితం ఇరువురికి పెళ్లి చూపులు జరిగాయి. అయితే యువకుడిని యువతి కుటుంబ సభ్యులు నిరాకరించినట్లు తెలిపారు. కాగా, అప్పటికే ఒకరిపై మరొకరు ఇష్టాన్ని పెంచుకున్న యువతీయువకులు తమ ప్రేమను కొనసాగించి, కుటుంబ సభ్యుల అంగీకారం లేకపోవడంతో ఆర్యసమాజ్‌లో వివాహం చేసుకున్నట్లు వెల్లడించారు. అనంతరం పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ప్రారంభించారు. సిరికొండ మండల పర్యటనలో భాగంగా గురువారం మండల పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ జయంతి రోజున కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యాలయం పార్టీ నాయకులు ఏకతాటి పై వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉమ్మాజి నరేష్, గొల్ల ఎర్రన్న, పార్టీ మండల అధ్యక్షుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ శాఖ ఏడీ

- నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యేతో భేటీ

సిరికొండ, ప్రజా జ్యోతి

విద్యుత్ శాఖ డిచ్ పల్లి ఏడీ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యేను తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో విద్యుత్ శాఖ ఏఈఈ లు గంగారాం, జ్ఞానేశ్, రూప్ సాయి, పండర్ నాథ్, రాము తదితరులు ఉన్నారు



ఘనంగా ఉక్కు మహిళ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం - ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

- ధర్వల్లి మండల పర్యటనలో భాగంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించి ఘన నివాళులు

ధర్వల్లి, ప్రజా జ్యోతి

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన దివంగత ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. గురువారం ధర్వల్లి మండల పర్యటనలో భాగంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె దేశానికి అందించిన సేవలను, భారతదేశ అభివృద్ధి కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ధైర్యసాహసాలు, దృఢ సంకల్పం, నాయకత్వ పటిమతో దేశాన్ని ఎన్నో సవాళ్ల మధ్య ముందుకు నడిపించిన గొప్ప నాయకురాలని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంతో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు.బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవానికి ప్రోత్సాహం వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆమె చూపిన ధైర్యం, తెగువ, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పెద్ద వాల్గోట్ ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ సొసైటీ నుండి ప్రత్యేకంగా సొసైటీగా పెద్దవాల్గాట్ గ్రామానికి ఏర్పడు చేసినందుకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి గారికి మరియు వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామం నుండి రైతుల ప్రభుత్వం కాబట్టి రైతులందరి నుండి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము ఇందులో పాల్గొన్నవారు పెద్దవాల్గాట్ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ ఉప సర్పంచ్ తలకట్ల రాములు సిరికొండ మండలం అధ్యక్షుడు రోడ్ల గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుల్ల ఎర్రన్న గారు కిషన్ కీర్తి అధ్యక్షుడు గాదరి నర్సిరెడ్డి మరియు జాగిరపు నర్సారెడ్డి వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు మామిడి కింది నరేందర్ గారు జింగులోడి తండా సర్పంచ్ గంగాధర్ చిన్న వాల్గాట్ సర్పంచ్ దడవె గణేష్ మాజీ ఎంపిటిసి భూమయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు షేక్ ఆసిఫ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ గారు ముత్తన్న గారు లేఖత్ అలీ వడియాల శేఖర్ రెడ్డి గాదరి శ్రీనివాస్ రెడ్డి, నాగలి శ్రీనివాస్ రెడ్డి వహాబ్ మజీద్ కమ్మ శంకర్ జుంగలి దాసు నాని గారు సమీ గారు ఇందులో పాల్గొనడం జరిగింది



కవాతు విన్యాసం క్రమశిక్షణకు నిదర్శనం రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతి రెడ్డి

ధర్వల్లి (ప్రజా జ్యోతి) నవంబర్ 19

కవాతు విన్యాసం క్రమశిక్షణకు నిదర్శనమని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు మండలంలోని హెున్నజీపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి అంతర్ పాఠశాల క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడల వల్ల విద్యార్థులకు మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు కవాతు విన్యాసంలో (మార్చ్ ఫాస్ట్) ధర్వల్లి లిటిల్ హార్ట్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం దక్కించుకున్నారు దీంతో ఎమ్మెల్యే వారిని అభినందిస్తూ ప్రథమ బహుమతి అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బుక అల్లాడి శ్రీకాంత్ పాఠశాల సిబ్బంది విజయ్ వెంకటేష్ రామకృష్ణ ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు నిర్వాహకులకు ఫిర్యాదు.. మండలంలోని దుబ్బాక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన వాలీబాల్ టీంలో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి ఉన్నట్లు నిర్వాహకులకు పలువురు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది



ఇసుక దందా చేసి సొమ్ము చేసుకొనే సునీల్ రెడ్డికి... ప్రశాంత్ రెడ్డి పై ఆరోపణలు చేసే అర్హత లేదు

- కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చిన 3 ఏండ్లైన అభివృద్ధి శూన్యం
- ఎలాగైనా ఎమ్మెల్యే గా గెలవాలి అని అసత్య ఆరోపణలు అబద్ధపు ప్రచారలు చెయ్యడమే సునీల్ కుమార్ రెడ్డి అజెండా:బిఆరెస్ నాయకులు

మోర్తాడ్,నవంబర్19(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మోర్తాడ్, ఎరుగట్ల ఉమ్మడి మండలాల దీ=నా పార్టీ ఆధ్వర్యంలో ..మండల పార్టీ అధ్యక్షులు రాజా పూర్ణానందం, కల్లెడ ఏలియా మాజీ జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్ మాట్లాడుతూ మాజీ మంత్రి ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పైన అనుచిత వాక్యాలు చేయడమే పనిగా పెట్టుకొని ప్రజల యొక్క దృష్టిని ఆకర్షించే విధంగా అసత్య ఆరోపణలు చేస్తూనారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో బాల్కొండ నియోజకవర్గంలోని పల్లెలో ఎలాటి అభివృద్ధి జరగలేదని పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత బాల్కొండ నియోజకవర్గంలో ప్రశాంత్ రెడ్డి ఎన్నో వేలాది కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి పల్లెలను అభివృద్ధి చేశారని తాగునీటి సౌకర్యాలకి, మౌలిక వసతులకు, గ్రామాల్లో రవాణా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉండి అభివృద్ధికి ఇలాంటి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశావు తెలుపాలన్నారు. అభివృద్ధి చేయడం పక్కనబెట్టి బాల్కొండ నియోజకవర్గంలోని పెద్దవాగు పరివాహ ప్రాంతాల్లో ఉన్న గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో ఇసుక దందా చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నావు, ఈ కార్యకర్తలతో అక్రమ వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నావు, ఎరుగట్ల మండలం బట్టాపూర్ తోర్రి గ్రామాల్లో నీ కార్యకర్తలతో ఉసుక దందా నడిపిస్తూ నీ గడి నింపుకుంటూ నావు, ఇసుక తరలించే ఒక్కో ట్రాక్టర్ ట్రిప్‌కు రూ.600 వరకు వసూలు చేస్తు ఇసుక వ్యాపారుల నుంచి భారీ మొత్తంలో వసూళ్లు చేస్తూన్న కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్తున్నాయి సమాధానం చెప్పాల్సిన బాధ్యత సునీల్ రెడ్డి గారా లేక ఊసేకే తక్కువ ధరకే నిపిస్తున్నాం అని బహిరంగ గా మాట్లాడుతున్న మీ నాయకుల ప్రజలకు సమాధానం చెప్పాలి పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఇసుక తవ్వాలి, ఎక్కడ నుంచి తరలించాలి, ఒక్క ట్రిప్‌కు ఎంత ధర వసూలు చేయాలి అనే విషయాలను మోర్తాడ్‌లోని నీ గడిలో నిర్ణయిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారు నిర్ణయించిన ధరకు ఇసుక ఇవ్వడానికి అంగీకరించని వారిపై ఇసుక సరఫరా నిలిపివేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు, తరలింపులు జరుగుతున్నాయా? ఒక్కో ట్రిప్‌కు వసూలు చేస్తున్న రూ.600 ఎక్కడికి వెళ్తోంది? ఈ వసూళ్ల వెనుక ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నాము. ఇకనైనా వ్యక్తిగత దూషణలు మానుకొని మీ ప్రభుత్వం అధికారం లో ఉంది కావున అభివృధి కోసం నిధులు తీసుకువచ్చి పల్లెలను అభివృద్ధి చేయాలని



ఆశిస్తున్నా మని, అనవసర వాక్యాలు చేస్తే బిఆర్ఎస్ కార్యకర్తల సహించేది లేదని ఖబర్దార్ ఇకనైనా ఆరోపణలు మానుకొని అభివృద్ధి పై దృష్టి సాధించాలని కోరారు, నియోజకవర్గ లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్న కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి సునీల్ రెడ్డి కనుసన్నల్లో నడుస్తున్న మాట వాస్తవమా కదా ?నియోజకవర్గం లో అన్ని గ్రామాలకు 3 నుండి 3500 వరకు ట్రాక్టర్ ఇసుక ధరలో పోయాలని వారి అనుచరులకు ఫేస్ బుక్ సోషల్ మీడియాలో కూడా ధరలతో సహా ఆదేశించిన నాయకుడు.ఇప్పుడు ఇసుక రేటు ను అమాంతం పెంచి 5వేల నుండి 6 వేల వరకు పోస్తే ప్రజలు తీవ్రంగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇసుక పాయింట్ వద్ద కట్టేది ఒక రేటు అయితే బయట రేటు డబుల్ వసూల్ చేస్తున్నారు.ఇ డబ్బులు ఎవరి జేబులో కి వెళ్తున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలి.అట్లాగే వీ=నా గా. × అదికారుల పేరిట వసూలు చేసి కాంగ్రెసు నాయకులు కాజేస్తున్న మాట వాస్తవమని అందరూ అనుకుంటున్నారని,నిజానికి ఇసుక క్వారి ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి నడిపితే ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేదని,కానీ ఒక వే బిల్లు పై 2 ట్రాక్టర్లు అదనంగా అక్రమంగా సరఫరా చేస్తున్నారు .దీనితో ఇప్పటికే ఎల్ నినో తో కరువు తో ఇబ్బందులు పడుతున్నా రైతాంగం వందలాది అక్రమ ఇసుక ట్రాక్టర్ తో తోడేస్తే భూగర్భ జలాలలు ఇంకిపోయి వాగుల వెంబడి మోటార్లు ఎత్తిపొయి పంట పొలాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి కాబట్టి అధికారులు వీటిపై దృష్టి సారించాలని కోరుతున్నాము.ఊరికే కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతం గా మా నాయకుడు ప్రశాంత్ రెడ్డి పై నోరూపారేసుకొని అబద్దాలు అసత్యాలు మాట్లాడడం మానుకొని మీ నాయకునిఅవినీతి పై బహిరంగ చర్చకు రావాలని సవాలు విసురుతున్నాం. .ఇట్టి కార్యక్రమంలో ఎరుగట్ల మాజీ జడ్పీటిసి రాజేస్వర్ మోర్తాడ్ మాజీ వైస్ ఎంపీపీ తొగిటి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పాపాయి పవన్ గోపిడీ సత్యనారాయణ ఇంతియాజ్ మాజీ ఎంపీటీసీ మధు యూసుఫ్ మహిపాల్ భూమారెడ్డి సందీప్ అశోక్ శ్రీను రాజారెడ్డి సంజాయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అడవి భూముల ఆక్రమణకు అడ్డుకట్ట

సరిహద్దులో స్టాండ్లు ఏర్పాటు చేసిన ఫారెస్ట్ అధికారులు



ఇందల్వాయి (ప్రజా జ్యోతి)

నవంబర్. 19:

ఇందల్వాయి మండల పరిధిలోని కోరట్పల్లి తండాలో అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టారు. అటవీ సరిహద్దు వెంట స్టాండ్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎన్నిసార్లు హెచ్చరించినా పట్టించుకోకుండా ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెక్షన్ ఆఫీసర్లు సురేందర్, సతీష్ ఉన్నారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలోని



టేకు చెట్లతో పాటు ఇతర చెట్లను ఎవరైనా నరికితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్రికలు, మీడియా, గ్రామపంచాయతీ ద్వారా పలుమార్లు ప్రజలకు అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కొందరు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడినా, చెట్లను నరికినా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలు అటవీ భూములు, అటవీ సంపద, చెట్లు, వన్యప్రాణుల జోలికి వెళ్లకుండా అటవీ శాఖకు సహకరించాలని ఆయన సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఎడపల్లి సహకార సంఘం నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

చైర్మన్‌గా గాంధారి హన్మంత్ రెడ్డి.. పాలకవర్గ సభ్యులకు సర్పంచుల అభినందనలు.

ఎడపల్లి నవంబర్ 19 (ప్రజాజ్యోతి).

ఎడపల్లి సహకార సంఘం నూతన చైర్మన్‌గా గాంధారి హన్మంత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి సర్పంచులు కందగట్ల రాంచందర్, పరిగే సాయిలు, రాజు గౌడ్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.నూతన పాలకవర్గ సభ్యులు:చైర్మన్ -- గాంధారి హన్మంత్ రెడ్డిదేరడి లావణ్యకట్నపల్లి రాజా గౌడ్‌పుప్పాల పెద్దులుకొండ్ర గంగమణిఇల్లెందుల స్వరాజ్ గౌడ్‌లంబాడీ సరిచంద్‌ఎర్ర అబ్బయ్యరామన్నగారి నరేందర్ రెడ్డిచేపూరి బాలాగౌడ్‌శివరాం ప్రసాద్‌తూట్కూర్ దమ్మరెడ్డిఅయిటీ సాయి రెడ్డినూతన పాలకవర్గం రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని అభినందించిన సర్పంచులు ఆకాంక్షించారు. పాలకవర్గ బాధ్యతల స్వీకరణ, సర్పంచుల సన్మానంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సెక్రెటరీ రాజారామ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, ఆత్మ కమిటీ చైర్మెన్ కృష్ణ రావు, ఉపసర్పంచ్ లు మచ్కూరి గంగాధర్, స్వామి, సహకార సంఘం మాజీ చైర్మెన్ పోలా మల్కా రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ గాంధారి అనిల్ రెడ్డి, నాయకులు బొబ్బిలి శ్రీనివాస్, కొండ్ర సంజయ్, మైనార్టీ నాయకుడు ఎజాస్, రవీందర్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, సహకార సంఘం సిబ్బంది ప్రభాకర్, జగన్, బాలు, శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యక్ష అనుభవంతో పాఠాలు

పుస్తక పాఠాన్ని ప్రత్యక్షంగా నేర్చుకున్న విద్యార్థులు

శిల్పాల తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఏర్గట్ల పాఠశాల విద్యార్థులు

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:

విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞానాత్మక, సృజనాత్మక శక్తులను వెలికితీయడానికి ప్రత్యక్ష అనుభవంతో కూడిన బోధన ఎంతో దోహదపడుతుందని తెలుగు ఉపాధ్యాయుడు ప్రవీణ్ శర్మ తెలిపారు. ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి తెలుగు పాఠ్యాంశంలోని 'శిల్పి' పాఠాన్ని ప్రత్యక్ష అనుభవంతో బోధించాలనే ఉద్దేశంతో విద్యార్థులను మోర్తాడ్‌లోని శిల్పాల తయారీ కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ శిల్పులు బండరాళ్లను అందమైన శిల్పాలుగా, దేవతామూర్తుల విగ్రహాలుగా మలుస్తున్న విధానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించారు. శిల్పాల తయారీలో ఉపయోగించే పద్ధతులు, శిల్పులు పడే శ్రమ, ఎదుర్కొనే కష్టాలు, కళాఖండాల రూపకల్పనలో అవసరమైన నైపుణ్యాలను తెలుసుకున్నారు. పనిచేస్తున్న శిల్పులతో మాట్లాడి వారి అనుభవాలను సైతం అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ఆలోచనా సామర్థ్యం పెంపొందుతాయని, ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకున్న పాఠాలు విద్యార్థుల మనసుల్లో చిరకాలం నిలిచిపోతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణాచారి తెలిపారు.



బస్వాపూర్ గ్రామంలో మద్యానికి బానిసై వ్యక్తి మృతి

కోటగిరి, నవంబర్ 19, ప్రజా జ్యోతి.

బస్వాపూర్ గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తి గత కొంతకాలం నుండి మద్యానికి బానిసై డబ్బుల కోసం భార్యతో గొడవపడి మద్యం మత్తులో ఇంటి నుంచి బయలుదేరి లింగాపూర్ గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు అని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గడ్కోల్ గ్రామంలో చేయూత పింఛన్ల పంపిణీ

సిరికొండ, ప్రజా జ్యోతి

మండల కేంద్రంలో ఎం ఎన్ ఫంక్షన్ హాల్ లో చేయూత పింఛన్ల పంపిణీ జరిగినకార్యక్రమంలో గడ్కోల్ గ్రామానికి చెందిన 40మంది లబ్ధిదారులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ పత్రాలను అందజేయడంచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బద్దం రామచందర్ రెడ్డి సద్రా లతా శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పూర్ గంగారెడ్డి వార్డ్ మెంబర్ తలారి హేమంత్ కొమ్మేటి గంగాధర్ వెల్మ భానుచందర్ రెడ్డి జాన్కంపేట్ భాస్కర్ రెడ్డి కోచర్ గంగారెడ్డి గొల్ల లింబన్న జెసి బాలయ్య సుద్దపల్లి సుభాష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పింఛన్ లబ్ధిదారులు పాల్గొని సభను విజయవంతం చేశారు



టీఆర్ఎస్ మండల జాయింట్ సెక్రటరీగా కమ్మరి రాజేందర్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 19

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కమ్మరి రాజేందర్‌ను టీఆర్ఎస్ మండల జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పోకల సాయిరాం తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నియామకం చేపట్టారు.పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా రాజేందర్‌కు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు జై సింగ్, మండల యువ నాయకులు మహేష్ రెడ్డి, గోపర్డన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై అవగాహన సదస్సు

- అర్హులందరూ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 19

లింగంపేట్: లింగంపేట్ మండలంలో షట్పల్లి గ్రామంలో ఇందిర జీవిత బీమా పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందిర జీవిత బీమా పథకానికి సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న జీవిత బీమా పథకం ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థులు పథకంపై అవగాహన పెంచుకుని, అర్హత ఉన్నవారు తప్పనిసరిగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ మలహరి, గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్, ఉప సర్పంచ్ మన్నె బాలయ్య, వార్డు సభ్యులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,గ్రామపంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్క పర్యటనను అడ్డుకుంటాం

కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్కాల్ బీఆర్ఎస్ నాయకుల మండిపాటు

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 19

ముప్కాల్ మండలానికి రానున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పర్యటనను అడ్డుకుంటామని ముప్కాల్ మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటాలకు, ప్రచారానికే పరిమితమైందని, రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఆసరా పింఛన్లు పెంచుతామని, కళ్యాణలక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని జిల్లా పర్యటనకు వస్తోందని ప్రశ్నించారు. హామీలను నెరవేర్చకుండా ముప్కాల్ మండలానికి వస్తున్న మంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లా సీనియర్ నాయకుడు జోగు నర్సన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల జాబితా నుంచి 200 మందిని తొలగించి, కొత్తగా 100 మందికి మాత్రమే చేయూత పింఛన్లు మంజూరు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి, దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో



ఆసరా పింఛన్లు పెంచిన తర్వాతే జిల్లా, మండల పర్యటనలకు రావాలని, అప్పుడే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోషి ఉమాశంకర్, శంకర్ పటేల్, గద్దల గంగారాం, జక్కుల శ్రీనివాస్, లింగపురం శ్రీనివాస్, ఒడ్డె పోశెట్టి, ముద్దు నర్సింగ్ దాస్, స్వామి, గొర్రె రాములు, బోట్ల భూమన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

- అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ నవంబర్ 20 నుంచి డిసెంబర్ 18 వరకు అర్హులైన కుటుంబాల వివరాల నమోదునవీకరించిన వెబ్ అప్లికేషన్ ద్వారా అర్హులైన కుటుంబాల వివరాల సేకరణప్రతి అర్హత కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలిప్రస్తుతం ప్రభుత్వంలో అమలులో ఉన్న ఇతర బీమా పథకాలు యథాతథంగా కొనసాగుతాయిఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు.

ఈ వివరాల నమోదు ప్రక్రియ నవంబర్ 20, 2026 నుంచి డిసెంబర్ 18, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం నవీకరించిన వెబ్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, సంబంధిత అధికారులు ఈ అప్లికేషన్ ద్వారా అర్హులైన కుటుంబాల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రతి అర్హత కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఏ ఒక్క అర్హత కుటుంబం కూడా నమోదు ప్రక్రియలో మినహాయింపు కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా సమన్వయంతో క్యాంపులు నిర్వహించి, ప్రజలకు పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన కుటుంబాల వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న ఇతర బీమా పథకాలు యథాతథంగా కొనసాగుతాయని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు అవసరమైన చర్యలను



సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓలు రవీందర్ రెడ్డి, ప్రభాకర్, ఇడియం ప్రవీణ్, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 19

లింగంపేట్ మండలంలోనీ కంచుమహాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ బట్టు లావణ్య కాశీరాం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉసర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ దాడులు - ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ యంత్రాంగం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)



అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ నిజామాబాద్ జాయింట్ రైడ్ ప్రణాళిక ప్రకారం నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది కామారెడ్డి ఎక్సైజ్ సిబ్బంది మరియు కామారెడ్డి టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి ఉమ్మడిగా మాచారెడ్డి మండలం నందు వివిధ గ్రామాలందు ఎక్సైజ్ నేరాలపై ఉధృతంగా దాడులు జరపడం జరిగింది. ఈ దాడులందు మైసమ్మ చెరువు తండా నందు ఐదు లీటర్ల సారాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే సోమవారం పేట నందు ఐదు లీటర్ల సారాయిని జప్తు చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగింది. అంతేకాకుండా సోమవారం పేట గ్రామ శివారు వద్ద 200 లీటర్ల బెల్లం పానకం నిలువను గుర్తించి వాటిని పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది.ఈ దాడులందు కామారెడ్డి డిటిఎఫ్ సిఐ వి శ్రీనివాసులు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రవి మరియు కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు మరియు వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

పంచముఖి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

బాల్కొండ ఆర్సి ప్రజా జ్యోతి నవంబర్ 19

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో రాత్ నగర్ తండా ప్రభుత్వ పాఠశాలలో పంచముఖి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆట వస్తువులను అందజేశారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, గోరక్షక్ శ్రీనివాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



వరి ధాన్యం కొనుగోలు రైస్ మిల్లర్లతో సమావేశం

- అదనపు కలెక్టర్ రెవెన్యూ వి. విక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ఆసక్తి గల రైస్ మిల్లర్లు అవసరమైన బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని, అలాగే ధాన్యం కేటాయింపునకు సంబంధించి అవసరమైన ఒప్పందాలను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు, నిర్దేశించిన గడువులోపు సంబంధిత పత్రాలు మరియు ఇతర విధివిధానాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు.ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు.



వాసుదేవపల్లి గ్రామంలో భూముల రీ-సర్వే

- పనుల పరిశీలన రైతులు, పట్టాదారుల భూముల హద్దుల నిర్ధారణకు చర్యలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

బాన్సువాడ మండల పరిధిలోని వాసుదేవపల్లి రెవెన్యూ గ్రామంలో చేపట్టిన భూముల రీ-సర్వే, గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతు, పట్టాదారుడికి సంబంధించిన భూముల హద్దులను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా గుర్తించి, భూముల విస్తీర్ణం, సరిహద్దులు తదితర వివరాలను సమగ్రంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా భూ రికార్డులను సరిచూసి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా పారదర్శకంగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.రైతులు, పట్టాదారులు తమ భూములకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవడానికి ఈ రీ-సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలకు తావులేకుండా ప్రతి భూమికి సంబంధించిన వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రీ-సర్వే, గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, బాన్సువాడ తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, ఉప సర్వేయర్ తిరుమలేష్, సర్వేయర్ మధు, లైసెన్స్



పొందిన సర్వేయర్లు సాజిద్, అలీం ఖాన్, గిర్దావర్ రాజు, జూనియర్ సహాయకుడు, గ్రామ ప్రణాళిక అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదు శిబిరం

20, 21 తేదీల్లో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక క్యాంపు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 19

శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలో ఈ నెల 20, 21 తేదీల్లో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ కత్తుల లక్ష్మి, అంజయ్య తెలిపారు.ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయం కల్పించనున్నట్లు, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులు కుటుంబ పెద్ద ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు నామినీ వివరాలను సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని అర్హులైన ప్రజలందరూ ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకుని బీమా నమోదు చేసుకోవాలని వారు కోరారు.



నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 19

లింగంపేట్ మండలం కొండాపూర్ గ్రామంలో గురువారం నూతనంగా మంజూరైన పెన్షన్ల పత్రాలను సర్పంచ్ బట్టు లావణ్య కాశీరాం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన అర్హులైన పలువురు లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పెన్షన్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వరి పంట కోత ప్రయోగం నిర్వహణ

- ఏఈఓ రాకేష్ మినుకుల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండలంలోని రాధాయిపల్లి గ్రామంలో గురువారం రైతు నాగయోల్ల రమేష్ వరి పంట పొలంలో ఏఈఓ రాకేష్ మినుకుల ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్దేశించిన విస్తీర్ణంలో శాస్త్రీయ పద్ధతిలో వరి పంటను కోసి, ధాన్యాన్ని వేరు చేసి దిగుబడిని నమోదు చేయడం జరిగింది.ఈ ప్రయోగం ద్వారా వరి పంట సగటు దిగుబడిని అంచనా వేయడంతో పాటు పంట దిగుబడి గణాంకాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంట నమోదు సర్వేయర్ సుంకే లింబాద్రి,రైతులు నర్సగౌడ్, రవి, సాయిలు,రైతులు పాల్గొన్నారు.



నూతన పెన్షన్ పత్రాల పంపిణీ

- సర్పంచ్ మనిషా రామస్వామి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని కామారెడ్డి కాంసెన్సీ పరిధిలోని మద్దికుంట గ్రామానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ తాండ్ర మనిషా రామస్వామి చేతుల మీదుగా గురువారం నూతన పెన్షన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.



మహిళలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకా

- వైద్యాధికారి డాక్టర్ సురేష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలల్లో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం నిర్వహణ రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల మరియు పోసానిపేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. సురేష్ మాట్లాడుతూ, మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ టీకా అందించడం జరుగుతుందని వివరించారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో అర్హులైన బాలికలందరికీ టీకా అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జార్జ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, ఇన్‌చార్జ్ హెచ్ఎం రామరాజం, సూపర్‌వైజర్ రాజమణి, ఏఎన్ఎంలు శోభ, పద్మ మరియు ఆశా కార్యకర్తలు మంజుల, వనిత, అమల, భూలక్ష్మి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఇందిరమ్మ ఇంటి పనులకు శ్రీకారం చుట్టిన ఎంపీవో, సర్పంచ్

బీర్కూర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):


పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు సంకు సానవ్వ (భర్త సంకు పెద్ద సాయిలు) ఇంటి నిర్మాణానికి ఎంపీవో మెహబూబ్, గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుకు ఇంటి నిర్మాణ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగారం, వార్డు సభ్యుడు నవీన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు యమ చిన్న రాములు, సత్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



శనగ పంట పరిశీలన

సదాశివనగర్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో మిషన్ ఫర్ ఆత్మనిర్భరత భారత్ ఇన్ పల్సస్ ఎం.ఎన్.పి స్కీం కింద శనగ విత్తనాల మినీ కిట్స్ పంపిణీ చేసిన రైతు యొక్క పంట చేను మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి. పరిశీలించడం జరిగింది.మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రజాపతి మాట్లాడుతూ పంటస్థితి చీడపీడల నివారణ నీటి లభ్యత శనగ పంటలు శనగ పచ్చ పురుగు ఉధృతి ఎక్కువ ఉంటే ఇమామోటీన్ బెంజోయేట్ మరియు వేప నూనె పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఇతర పంటకు సంబంధించిన విషయాలన్నీ రైతులకు వివరించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సృజన్ రెడ్డి. దయాకర్ రెడ్డి. సుభాష్ రెడ్డి. శిరీష్. ప్రసాద్ రెడ్డి. దొడ్లే రాజు. సాయి రెడ్డి. రాములు. నరసింహారెడ్డి. రాజయ్య..జూకంటి రాజు.గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి లిఖిత్ రెడ్డి. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భూభారతి, రీసర్వేపై రైతులకు అవగాహన

తహసీల్దార్ రేణుక చౌహన్

గాంధారి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి -భూసర్వే, రీసర్వేపై రైతులకు అవగాహన అవసరమని తహసీల్దార్ రేణుక చౌహన్ అన్నారు. గురువారం గాంధారి మండలంలోని బొప్పాజీవాడి గ్రామంలో భూభారతి, భూసర్వే, రీసర్వేపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. భూసర్వే, రీసర్వే ప్రక్రియ విధానం, భూముల రికార్డుల ప్రాముఖ్యత, భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాల సాధనకు దిశానిర్దేశం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 19

లింగంపేట్ లోని కేజీబీవీలో ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ (ఎల్ పి) ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ కెరీర్ అవకాశాలు, ఉన్నత విద్యా కోర్సులు, ఉద్యోగ రంగాలు, భవిష్యత్తులో లక్ష్యాలను నిర్దేశించుకునే విధానాలపై ప్రాజెక్ట్ ఫెసిలిటేటర్ ఖాసిం బృందం అవగాహన కల్పించింది.విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు కెరీర్‌పై స్పష్టత కల్పించి, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ వాసంతి ఉపాధ్యాయులు, ప్రాజెక్ట్ ఫెసిలిటేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

ఆహార భద్రత అధికారి తనిఖీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల భిక్నూర్ లో ఆహార భద్రతా అధికారి తనిఖీ కామారెడ్డి ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల భిక్నూర్ లోని వంటగదిని తనిఖీ చేశారు.

తనిఖీ సందర్భంగా ఆహార భద్రతా అధికారి..!

మెస్ కాంట్రాక్టర్ కు ఆహారాన్ని తయారు చేసే వారు / కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వంటగది ప్రాంగణాన్ని పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన స్థితిలో నిర్వహించాలని ఆహార తయారీదారులకు ఆదేశాలు జారీ చేశారు.అనుమానిత ఆహార నమూనాలను సేకరించారు.విద్యార్థుల మెస్ కమిటీతో ముఖాముఖి మాట్లాడి ఆహార నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.హాస్టల్ లో మరియు బయట ఆహార భద్రత గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు సురక్షితమైన మరియు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించేందుకు ఆహార భద్రతా నిబంధనలను క్రమం తప్పకుండా పాటించాలని యాజమాన్యానికి మరియు మెస్ కాంట్రాక్టర్ కు ఆహార భద్రతా అధికారి సూచించారు.



అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ పద్మజ ఆకస్మిక తనిఖీలు

పిల్లల ఎత్తు, బరువుల కొలతల పరిశీలన

సమయపాలన పాటించాలి.. మెనూ ప్రకారమే ఆహారం అందించాలి

పిల్లలను ఇంటి వద్ద నుంచి అంగన్వాడీ కేంద్రాలకు తీసుకురావాలి.

. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలంలోని గర్గుల్, ఇస్రోజివాడి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్ పద్మజ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న సేవలు, ఆహార పంపిణీ, సిబ్బంది పనితీరు, సమయపాలన తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన చిన్నారుల ఎత్తు, బరువులను స్వయంగా కొలిపించి వారి ఎదుగుదల స్థితిని పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాలకు పిల్లల హాజరు శాతం పెంచేందుకు టీచర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. పిల్లలు కేంద్రాలకు రాకపోతే వారి తల్లిదండ్రులను సంప్రదించి, ఇంటి వద్ద నుంచే పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకురావాలని స్పష్టం చేశారు. పిల్లలను కేంద్రాలకు తీసుకురావడంలో నిర్లక్ష్యం వహించినా, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్య పరిరక్షణ, సంపూర్ణ ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజ పేర్కొన్నారు. ఈ తనిఖీల కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృప, భాగ్యలక్ష్మి, చిన్నారులు పాల్గొన్నారు.



రైళ్ల ద్వారా ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీలు

- ఐ ఆర్ సి టి సి భారత్ గౌరవ్ టూరిస్ట్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

హైదరాబాద్ నుంచి డిసెంబర్ 5 నుంచి జనవరి 3 వరకు మూడు ప్రత్యేక యాత్రలు దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించాలనుకునే భక్తులు,పర్యాటకుల కోసం భారతీయ రైల్వే శాఖ ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్ల ద్వారా టూరిజం హైదరాబాద్ నుంచి మూడు ప్రత్యేక తీర్థయాత్ర ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చింది.తెలుగు రాష్ట్రాల ప్రయాణికుల సౌకర్యార్థం డిసెంబర్ 5, 2026 నుంచి జనవరి 3, 2027 వరకు ఈ ప్రత్యేక యాత్రలను నిర్వహించనున్నట్లు టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్యాకేజీల వివరాలనువెల్లడించారు

భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ప్యాకేజీలు...!

1)అయోధ్య--కాశీ బైద్యనాథ్ ధామ్ దర్శన యాత్ర పర్యాటక ప్రాంతాలు పూరి, కోణార్క్, బైద్యనాథ్ ధామ్, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్.యాత్ర తేదీలు డిసెంబర్ 5 నుంచి 14, 2026 వరకు. సాధారణ తరగతి: రూ.17,000/-3 ఏసి రూ.26,400/-2 ఏసి రూ.34,400/- బోర్డింగ్ స్టేషన్లు సికింద్రాబాద్, చర్లపల్లి, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం.

2)సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర....!

పర్యాటక ప్రాంతాలు ఉజ్జయిని (మహాకాళేశ్వర్), ఓంకారేశ్వర్, ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్, పుణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఛత్రపతి సంభాజీనగర్ (ఘృష్ణేశ్వర్)యాత్ర తేదీలు డిసెంబర్ 17 నుంచి 27, 2026 వరకు.సాధారణ తరగతి రూ.18,000/- 3 ఏసి రూ.27,400/-,2 ఏసి రూ.35,500/- బోర్డింగ్ స్టేషన్లు సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముధ్ఖేడ్, నాందేడ్, పూర్ణ.

దివ్య దక్షిణ జ్యోతిర్లింగ యాత్ర.....!

పర్యాటక ప్రాంతాలు తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, చిదంబరం, తిరుచ్చి, తంజావూరు.యాత్ర తేదీలు: జనవరి 3 నుంచి 11, 2027 వరకు.సాధారణ తరగతి: రూ.15,800/- 3 ఏసి రూ.23,200/- 2 ఏసి రూ.29,600/-బోర్డింగ్ స్టేషన్లు సికింద్రాబాద్,చర్లపల్లి, జనగాం,కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట.

ప్యాకేజీలో కల్పించే ప్రత్యేక సౌకర్యాలు..!

ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన యాత్రను అందించేందుకు ప్యాకేజీలో భాగంగా కింది సదుపాయాలు కల్పించబడతాయి.రైలు ప్రయాణ సౌకర్యం.పర్యాటక ప్రాంతాల సందర్శనకు ఏసీ బస్సులు.హోటల్ వసతి.ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం.వాటర్ బాటిల్ సౌకర్యం.అనుభవజ్ఞులైన టూర్ ఎస్కార్ట్ సేవలు.ప్రయాణ బీమా.రైల్వే స్టేషన్ నుంచి ఆలయాల వరకు రవాణా సౌకర్యం.ప్రతి కోచ్‌కు సెక్యూరిటీ గార్డు.రైలులో సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు.



శీతాకాల ప్రత్యేక దేశీయ విమాన పర్యాటక..!

హైదరాబాద్ నుంచి ఐ ఆర్ సి టి సి టూరిజం హైదరాబాద్ నుంచి దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక విమాన ప్యాకేజీలను కూడా అందిస్తోంది.ప్యాకేజీ వ్యవధి, ప్రయాణ తేదీ, ఒక్కొక్కరికి ధరమిస్టికల్ కాశ్మీర్ 5 రాత్రులు, 6 రోజులు డిసెంబర్ 31, రూ.41,120/- ,అండమాన్ 5 రాత్రులు,6 రోజులు, డిసెంబర్ 2, రూ.67,750/-డండకారణ్య అన్వేషణ। 4 రాత్రులు ,5 రోజులు। డిసెంబర్ 2, రూ.34,800/- ఓరియంటల్ ఒడిశా 4 రాత్రులు 5 రోజులు డిసెంబర్ 3 రూ.34,050/- దక్షిణ భారత దేవాలయ యాత్ర 6 రాత్రులు 7 రోజులు ఫిబ్రవరి 7 రూ.41,450/-

అంతర్జాతీయ విమాన పర్యాటక ప్యాకేజీ...!

శ్రీలంక రామాయణ యాత్ర -- శంకరి దేవి శక్తిపీఠంతో వ్యవధి 5 రాత్రులు 6 రోజులు.
ప్రయాణ తేదీ డిసెంబర్ 14, ప్యాకేజీ ధర రూ.84,100/- ఒక్కొక్కరికి. ఎల్ టి సి సౌకర్యం భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ప్యాకేజీలతో పాటు అర్హత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు దేశీయ విమాన పర్యాటక ప్యాకేజీలపై కూడా నిబంధనల ప్రకారం సౌకర్యం వర్తిస్తుంది.

బుకింగ్ మరియు సంప్రదింపు వివరాలు..!

ఈ ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలలో పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాలు మరియు టికెట్ బుకింగ్ కోసం కింది నంబర్లను సంప్రదించవచ్చు.ఈ ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు టికెట్ బుకింగ్ కోసం ప్రయాణికులు క్రింది నంబర్లను సంప్రదించవచ్చు.

సంప్రదింపు నంబర్లు..!

9701360701, 9281030711, 9281495845.మరిన్ని వివరాల కోసం www.irctctourism.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఈ వివరాలను ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్, నరేష్ బాబు ఓర్సు(టూరిజం మానిటర్) వెల్లడించారు.ఈ అవకాశాన్ని కామారెడ్డి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టూరిజం కోరుతోంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఐకేపీ అధికారులు

తేమ శాతం పరిశీలన..

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచన

గాంధారి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలం చద్మల్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఐకేపీ అధికారులు సందర్శించారు. ఐకేపీ సీసీ గొర్రె రాములు ఆధ్వర్యంలో మహిళా సంఘం అధ్యక్షురాలు మాలి సేవ్- నారాయణ, చద్మల్ తాండ సర్పంచ్ దేవి సింగ్, చద్మల్ ఉపసర్పంచ్ సాయిలుతో కలిసి కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం తేమ శాతాన్ని అధికారులు తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ, వీఓలు, తదితరులు పాల్గొన్నారు.



మర్కల్ లో వారాంతపు సంత ప్రారంభం

సదాశివనగర్, నవంబర్,19 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో వారాంతపు సంత (అంగడి) గురువారం ప్రారంభించారు. గ్రామ ప్రజల నిర్ణయం మేరకు మర్కల్ గ్రామంలో గురువారం వారాంతపు సంత ప్రారంభించారు. నిత్యవసరాల సరుకుల కూరగాయల సంత ను సదాశివనగర్ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం సంతలో కూరగాయలు విక్రయించేవారు, కొనుగోలు చేసేవారు గురువారం జరిగే సంతలో విక్రయదారులు కొనుగోలుదారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రతి గురువారం కూరగాయలు నిత్యావసర సరుకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం కొనుగోలు చేయవచ్చు. సంత ప్రారంభం గ్రామంలో ఉన్న ఉరడమ్మ వారికి కొబ్బరికాయ కొట్టి గ్రామస్తులు సంతను ప్రారంభించారు. గ్రామంలో మొదటి కొనుగోలు దారులుగా సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి. గ్రామస్తులు నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామస్తులు గ్రామ ప్రజలు విక్రయదారులు, కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.



దోమకొండ గురుకుల పాఠశాలలో వసూళ్లే దందా?

- ఆహార నాణ్యతపై తీవ్ర ఆరోపణలు.. - విద్యార్థినుల ఆరోగ్యంతో చెలగాటమా?

- దసరా సెలవుల అనంతరం ఆలస్యంగా వస్తారంటూ ఒక్కొక్కరి నుంచి రూ.200 వసూలు చేశారని తల్లిదండ్రుల ఆరోపణ

- భోజనంలో కప్ప అవశేషాలు కనిపించాయంటూ విద్యార్థినుల ఆవేదన - సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

కామారెడ్డి రూరల్ నవంబర్ 19 ప్రజా జ్యోతి



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు, ఆహార నాణ్యతపై తల్లిదండ్రుల ఆందోళనలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పాఠశాల ప్రిన్సిపల్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ మీనాక్షి వ్యవహారశైలిపై విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పాఠశాలలో పరిస్థితులు సక్రమంగా లేవని ఆరోపిస్తున్నారు.సెలవుల అనంతరం ఆలస్యంగా వస్తారంటూ రూ.200 వసూలు?దసరా సెలవులకు ఇళ్లకు వెళ్లే సమయంలో, తిరిగి పాఠశాలకు ఆలస్యంగా వస్తారనే కారణంతో ఒక్కో విద్యార్థిని నుంచి రూ.200 చొప్పున వసూలు చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదని పేర్కొంటున్నారు.ఈ విషయంపై జిల్లా డీసీవోను వివరణ కోరగా, విద్యార్థినుల నుంచి ఈ విధంగా డబ్బులు వసూలు చేసేందుకు ఎలాంటి జీవో లేదా సర్కులర్ జారీ చేయలేదని తెలిపినట్లు పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. నగదు రూపంలోనే వసూలు చేయడం, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లింపులు వద్దని చెప్పడంపై తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వసూళ్లు నిజాయితీగా జరిగితే డిజిటల్ చెల్లింపులను ఎందుకు నిరాకరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. భోజనంలో కప్ప అవశేషాలు కనిపించాయంటూ ఆరోపణపాఠశాలలో విద్యార్థినులకు అందించే భోజన నాణ్యతపై కూడా తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నవంబర్ 9వ తేదీన వడ్డించిన కూరలో కప్ప అవశేషాలు కనిపించాయని విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు తెలిపినట్లు వారు ఆరోపిస్తున్నారు. ఓ విద్యార్థిని భోజన గిన్నెలో కప్ప అవశేషాలు కనిపించడంతో విషయం వెలుగులోకి వచ్చిందని, అప్పటికే సుమారు 60 శాతం మంది విద్యార్థినులు భోజనం చేసినట్లు సమాచారం.ఈ ఘటన బయటకు రాకుండా ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొందరు విద్యార్థినులకు వాంతులు, విరేచనాలు వచ్చినప్పటికీ సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారులు తక్షణమే విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నారు. విద్యార్థినుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళనగురుకుల పాఠశాలలో చదువుకుంటున్న తమ పిల్లలకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యార్థినుల నుంచి డబ్బులు వసూలు చేయడం, ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించడం వంటి ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలిఈ ఘటనపై జిల్లా కలెక్టర్, డీసీవో, ఆర్సీవో అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలను సందర్శించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ఆహార నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు డబ్బుల వసూళ్ల ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు.ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమ పిల్లలకు న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల సహకారంతో పోరాటం కొనసాగిస్తామని తల్లిదండ్రులు పత్రికా ముఖంగా తెలిపారు.

గూడెం గ్రామంలో 18 మందికి పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

చలో సిద్దిపేట కార్యక్రమానికి గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తరలింపు

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో అర్హులైన 18 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంగీత, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చలో సిద్దిపేటకు గూడెం నుంచి తరలింపు చలో సిద్దిపేట కార్యక్రమంలో పాల్గొనేందుకు గూడెం గ్రామం నుంచి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు సిద్దిపేటకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థులు ఉత్సాహంగా తరలివెళ్లారు



రాఘవపూర్‌లో ఐదుగురికి చేయూత పథకం ధ్రువపత్రాల పంపిణీ

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం
- లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేసిన సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందులో భాగంగా కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గురువారం ఐదుగురు లబ్ధిదారులకు చేయూత పథకానికి సంబంధించిన ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడంలో చేయూత పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వృద్ధులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక తోడ్పాటు లభిస్తుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి లత, వార్డు సభ్యులు బాలకృష్ణ, సుజాత, రంజిత్ గౌడ్, సాగర్ గౌడ్, వసంతతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రాఘవాపూర్‌లో రేపు ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులైన ప్రతి ఒక్కరికీ జీవిత బీమా భరోసా కల్పించడమే లక్ష్యం

మండలంలోని వివిధ గ్రామాల్లో దశలవారీగా కార్యక్రమాల నిర్వహణ

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించిన వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయడంలో పాత్రికేయులు సహకరించాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు. పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, అర్హతలు తదితర వివరాలు సామాన్య ప్రజలకు చేరేలా తమ తమ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం ప్రజలకు చేరడం ద్వారా అర్హులైన వారు వాటి ప్రయోజనాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

గ్రామాల వారీగా దశలవారీగా నిర్వహణ

మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించిన కార్యక్రమాలను ఒకేసారి కాకుండా గ్రామాల వారీగా దశలవారీగా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు. రాఘవాపూర్ గ్రామంలో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం అనంతరం మిగతా గ్రామాల్లో కూడా షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని పాత్రికేయ మిత్రులందరూ ఈ కార్యక్రమానికి హాజరై, ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేలా సహకరించాలని ఎంపీడీవో హెప్సీబా రాణి కోరారు.

దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇళ్లకు తాళం వేసి ఊరికి వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై పోలీసులకు సమాచారం

ఇవ్వాలి రాత్రి గస్తీని పటిష్టం చేస్తున్నాం..

ప్రజలు సహకరించాలి : ఎస్ఐ రంజిత్

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

దొంగతనాల నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి. రంజిత్ సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు రాత్రి గస్తీని పటిష్టం చేస్తున్నారని, దొంగతనాల నివారణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లేటప్పుడు తలుపులు, కిటికీలు సక్రమంగా మూసి ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, ఇంట్లో అధిక మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులందరూ ఊరికి వెళ్లే సమయంలో స్థానిక పోలీసులకు లేదా నమ్మకమైన పొరుగువారికి సమాచారం అందించాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు రాత్రి వేళల్లో ఇంటి బయట లైట్లు వెలిగేలా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలను నిర్మానుష్య ప్రదేశాల్లో పార్కింగ్ చేయకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉంచి తప్పనిసరిగా లాక్ చేసుకోవాలని పేర్కొన్నారు. కాలనీలు, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సరరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం వెల్లడించకూడదని, ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రాత్రి సమయాల్లో కాలనీలు, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రంజిత్ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.

పీపీసీ కేంద్రాల్లో ఎఫ్‌ఏక్యూ నాణ్యత ప్రమాణాల పరిశీలన

చిన్నమల్లారెడ్డి, లింగాయపల్లిలో పీపీసీ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి, లింగాయపల్లి గ్రామాల్లో ఉన్న పీపీసీ () కేంద్రాలను అధికారులు సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎఫ్‌ఏక్యూ () నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.ముఖ్యంగా ధాన్యంలో తేమ శాతం (మాయిశ్చర్) ఎంత ఉందో పరీక్షించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఉందా లేదా అనే అంశాలను పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియలో నిబంధనలు పాటిస్తున్నారా, ధాన్యం నాణ్యత పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో నిబంధనల ప్రకారం పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారుల తనిఖీల ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.



చిన్న మల్లారెడ్డిలో ఘనంగా చేయూత పెన్షన్ల పంపిణీ

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ గౌడ్

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గురువారం చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ గౌడ్ తదితరులు లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.ప్రభుత్వం అర్హులైన పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు నెలవారీ ఆర్థిక సహాయం అందడంతో వారి జీవనానికి కొంత ఊరట లభిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శి రాజేందర్, ఆనందరావు, రామగౌడ్, ఉప సర్పంచ్ స్వప్న నారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధ రాములు, వార్డు సభ్యులు రాము, ఆసాం శ్రీను, పజిల్ కృష్ణ, భార్గవి, ప్రవీణ్, స్వామి, చందు, గ్రామ సీనియర్ నాయకులు బత్తుల కిషన్, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ సభ్యులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురువారం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజు గౌడ్ మాట్లాడుతూ దేశానికి ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. మహిళా నాయకత్వానికి ఆమె ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజు గౌడ్‌తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జ్యోతి, లోకోటి సుదర్శన్ రావు, గణేష్, అరవింద్, నార గౌడ్, భూమయ్య, భూపతి, మక్బూల్, రాజలింగం, దోమకొండ శ్రీనివాస్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులై.. పాఠాలు బోధించి సందడి

దేవునిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

ఉపాధ్యాయులుగా మారి బోధనలో ప్రతిభ చాటిన విద్యార్థులు..

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)




విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, బోధనా నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, పాఠశాల సిబ్బందిగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణను తమ చేతుల్లోకి తీసుకున్నారు. ఉపాధ్యాయుల వేషధారణలో తరగతి గదుల్లోకి వెళ్లి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడిగా అభిరామ్ గౌడ్ వ్యవహరించగా, ఉపాధ్యాయులుగా సనా, మిస్బా, స్వాతిక, రమ్య, వర్షిక, శ్రీనవ్య, వైష్ణవి, సత్యప్రసాద్, అద్వైత్, అఖిల్ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులుగా శృతికేష్, కె.బి. వినోద్, యశ్వంత్ వ్యవహరించగా, అటెండర్లుగా సోహెల్, సంతోష్ బాధ్యతలు చేపట్టారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం, పాఠశాల నిర్వహణలో భాగస్వాములు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయుల బాధ్యతలు ఎలా ఉంటాయో స్వయంగా తెలుసుకుంటూ బోధనా అనుభవాన్ని పొందారు.అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్ బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే స్ఫూర్తిని పెంపొందించేందుకు స్వయం పాలన దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

మొదటిపేజీ తరువాయి

ముల్లోకాలు మురిసేలా నృసింహుని కల్యాణం..

‘ తిలకించి పులకించిన భక్త జనం ‘







ఖీమ్ గల్ నవంబర్ 19 ప్రజాజ్యోతి

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.ఇట్టి కల్యాణ మహోత్సవాన్ని అశేష భక్త జనం తిలకించి పులకించారు.నిజామాబాద్ జిల్లా లోని ఖీమ్ గల్ పట్టణానికి చేరువలో గల ప్రసిద్ధి నింబాచల క్షేత్రం పై శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా దేవ దేవుని కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. కళ్యాణం తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.

ముందుగా గర్భాలయంలో స్వామి కళ్యాణం

శ్రీ లక్ష్మీ నృసింహని కమనీయమైన కళ్యాణము ఇట్టి మహోత్సవ విధిలో ఒక ఘట్టము ఇట్టి రోజున మొట్ట మెదటిగా శ్రీ లక్ష్మీ నృసింహుని మూల విరాట్ కల్యాణ మహోత్సవము గర్భాలయం లో ఉదయం ప్రధాన యాగ్నికుల చే జరిపారు. తదుపరి స్వర్ణాలంకార భూషితులైన శ్రీ లక్ష్మీ నృసింహుని ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యములు మొగుతుండగా గర్భాలయం నుండి కల్యాణ మండపమునకు పుష్ప మాలికాలతో అలంకరించబడిన పల్లకిలో భక్త జనం గోవింద నామ స్మరణతో తీసుకొని వచ్చారు.

కల్యాణ క్రతువు

కల్యాణ క్రతువు జరుపుటకు అనుహవం యుంజాన ప్రథమం అను శాకునాది మంత్రములను ఉచ్చరించుచు తీసుకుని వచ్చారు. కల్యాణ ఉత్సవం లో మొదటిదైన కలశ పూజ, విశ్వక్షేన పూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ నృసింహులకు రక్షా బంధనము గావించారు. మంత్ర సంస్కార మొనర్చిన యాగ్నోపవిత ధారణ గావించి ఆయన పాద చిహ్నం గల శఠ గోపమునకు ప్రతద్విష్ణు అనే మంత్రముచే పాద ప్రక్షాళన గావించి స్నానమొనరించారు. వారుభయుల గోత్ర ప్రవరలను ఉచ్చారణ జేశారు. పెరుగు, తేనె కలిపిన మధు పర్కమును స్వామి వారికి తాగించారు.

కన్యాదాన సంకల్పము

కన్యాదానం చేసిన పితరులు నరకమును వీడి పుణ్యలోకము చేరుకుందురు. కన్యాదాన వైభవం తిలకించిన సమస్త భక్తులకు పుణ్యలోక ప్రాప్తి దొరుకుతుందని అర్చకులు వివరించారు. కన్యాదానం లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహుని దోసిలిపై శ్రీ లక్ష్మీ దేవి యొక్క దోసిలి నుంచి మను భావనచే అర్చక స్వాములు తమ తమ దోసిలిలో కన్యాం కనక సంపన్నాం అనే శ్లోకములు పటించుచు సంతత ధార జలముచే స్వామి వారికి అమ్మవారిని కన్యాదానం జేశారు.

తదేవ లగ్నం సుదినం తదేవా



శ్రీ నృసింహుని, శ్రీ లక్ష్మీ దేవిని ఒకరికి ఎదురుగా స్వస్తిక చిహ్నములు గల కల్యాణ పీఠలపై కూర్చుండ బెట్టారు. ఇద్దరి మధ్య తెర ఉంచి మంగళ వాయిద్యాలు మొగుతుండగా తదేవ లగ్నం సుదినం తదేవ మొదలగు వివాహ మంగళాష్టకములు జపిస్తూ ఆయన పాదములైన శఠగోపముపై ముత్యాలతో కూడిన తలంబ్రాలను సమర్పించారు. విశ్వ సృష్టి లయ కారకుడైన శ్రీ లక్ష్మీ నారాయణుని మీద తలంబ్రాలు వేసే అధికారం మానవ మాత్రులకు లేనందున ఆయన పాదాలపై తలంబ్రాలు సమర్పించడం జరుగుతుంది.

ధ్రువంతే రాజా

ధ్రువంతే రాజా అను మంత్రముచే శఠగోపముపై జీలకర్ర బెల్లం కలిపిన ముద్దను ప్రధాన అర్చకులు సమర్పించారు. పట్టు వస్త్రాలు, పూల బాషింగాలు, బంగారు బాషింగాలు చేర్చి మంగళ వాయిద్యాలు మొగుతుండగా స్వామి కి సమర్పణ చేశారు.

మాంగల్య తంతు నానేన

సంకల్ప యుక్తంగా మాంగల్య పూజ గావించారు. సుహాసినిలు, సమస్త భక్తులు పవిత్ర మైన మాంగళ్యమును మొక్కుతుండగా శుభ ప్రదమైన మంగళ వాయిద్యాలు మొగుతుండగా మాంగల్య తంతునానేన అను శ్లోకం వేద పండితులు పటించుచుండగా శ్రీ లక్ష్మీ నృసింహుల



వారు తన దేవేరీయైన అమ్మ వారి మేడలో మంగళ సూత్రము కట్టారు. వదూవరులు ఒకరి శిరస్సు పై ఒకరు దోసిలి తో అక్షతలు పోసుకున్నారు. దీనిని అక్షత రోపణము అంటారు. అర్చకులు శ్రీ స్వామి శఠగోపము పై మంత్రములను నుచ్చరించుచు శ్రీ స్వామి తరపున అక్షతలు సమర్పించారు. తదుపరి బ్రహ్మముడి వేశారు. ఆశీర్వచనాది పనసలను చదివి కళ్యాణము తిలకించిన భక్తులకు ప్రసాద అక్షింతలు ఇచ్చి అర్చకులు ఆశీర్వదించారు. కల్యాణ వేడుకల అనంతరం రాత్రి కి వివాహ స్థాలీ పాక హోమం నిర్వహించారు. ఆద్యంతం అద్వితీయంగా సాగిన ప్రతిఘట్టం భక్తజనులను పరమానందభరితుల్ని చేసింది.

సర్వసమాజ్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెల సమర్పణ

స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఖీంగల్ సర్వసమాజ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలను సమర్పించారు. సర్వసమాజ్ అధ్యక్షుడు పతాని కృష్ణ నాయకత్వంలో కమిటీ సభ్యులు, వివిధ వర్గాల ప్రతినిధులు కలిసి ఊరేగింపుగా బయలుదేరి నింబాచల క్షేత్రానికి చేరుకున్నారు. మంగళ వాయిద్యాలు, భక్తుల నామస్మరణల మధ్య స్వామివారి సన్నిధికి చేరుకుని కల్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెలుగు నేల పునీతం
‘చోళరాజుల పెన్నహోబిలం నరసింహుడు’

మరుగున పడిన చరిత్రకు జీవం పోసిన ‘చోళరాజులు

చోళరాజులు తెలుగు నేలను పునీతం చేసిన అపార రాజ్య పరిపాలకులుగా మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించారు.రాజ్యంలో ప్రజలు సుభిక్షముగా,సుఖ శాంతులతో ఫరిడవిల్లాలని భక్తి సంప్రదాయాన్ని కల్పించారు.అట్లా వెలిసిన ఆధ్యాత్మిక నిలయంగా వెలసిన దేవాలయంలో ఆహ్లాదం,ఆధ్యాత్మికం అదే పెన్నహోబిలం నృసింహుడి పాద స్పర్శతో పులకించిన పవిత్ర స్థలం.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా పెన్నోబులేసుడికి ఆకు పూజలంటే స్వామి వారికి బహు ప్రీతి.ఆకుపూజ చేయిస్తే 41 రోజుల్లో కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఘనంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 న మహా రథోత్సవం జరుగుతుంది.

ఉరవకొండ ప్రాముఖ్యత

“ఇందుగలడందులేడని సందేహము వలదు” అంటూ సర్వాంతర్యామి అయిన ఆ భగవంతుని గురించి పూర్వం చిన్ని బాలుడు ప్రహ్లాదుడు మనస్ఫూర్తిగా నమ్మి ఆ భగవంతుని అనుగ్రహం పొందటమేగాక,నమ్మినవారిని కాపాడటానికి భగవంతుడు ఏ రూపంలోనైనా,ఏ స్థలంలోనైనా ప్రత్యక్షమవుతాడని నిరూపించాడు.అది పురాణకాలం.నేటికీ భగవంతుడు శంఖ చక్రాలతో, నాలుగు చేతులతో ఎదురుగా ప్రత్యక్షం కాకపోయినా నమ్మినవారికి తన ఉనికిని తెలియబరుస్తూనే ఉన్నాడు.అందుకే భక్తులు భగవంతుని పూర్తి రూపంతోనే కాదు,ఆయనదిగా చెప్పబడే దేనికైనా భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తారు,పూజిస్తారు.అలాంటి ఒక నరసింహ క్షేత్రంమే పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం. ఇక్కడ స్వామి కుడి పాద ముద్ర పైన ఆలయం నిర్మింపబడింది.

క్షేత్రం మహాత్మ్యం

బ్రహ్మాండ పురాణంలో,పద్మ పురాణంలో ప్రస్తావించబడిన ఈ క్షేత్రనికి,శ్రీ నరసింహస్వామి నవనారసింహ రూపాలతో వెలుగొందే అహోబిల క్షేత్రనికి అవినాభావ సంబంధం ఉన్నదని చెప్తారు.అక్కడ నరసింహస్వామిది ఉగ్ర రూపం, ఇక్కడ శాంతి నారసింహుడుగా కొలువయ్యాడు.ఈ ఆలయం గోపురం ప్రక్కనే చిన్న గుట్టపై నెలకొల్పిన పెద్ద నరసింహస్వామి విగ్రహం దూరం నుంచే కనిపిస్తాయి.

పురాణాల చరిత్ర

త్రేతా యుగంలో ఈ ప్రాంతమంతా దట్టమైన అరణ్యం.ఋష్యశృంగ మహర్షి,శాంతల పుత్రుడు యాదపి చిన్నతనం నుంచి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్తుడు. ఆయన ఈ కొండపై ఘోర తపస్సు చేశారట.ఆయన తపస్సుకి మెచ్చి స్వామి సాక్షాత్కరిస్తే ఆయన స్వామిని అక్కడ జ్వాల,అహోబిల నరసింహస్వామిగా కొలువు ఉండమని ప్రార్థించాడట. స్వామి ఆయన కోరిక తీర్చాడుట.ద్వాపర యుగంలో ఉద్దాలక మహర్షి ఆశ్రమమిక్కడ ఉండేదిట.ఆ ఆశ్రమానికి సమీపంలో ఒక పెద్ద బిలం ఉండేది.ఆయన శిష్యులకు విద్యని బోధిస్తూ సమీపంలో ఉన్న బిలంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ధ్యానిస్తూ చాలాకాలం గడిపేవాడు.ఆయన ధ్యాన నిష్ఠకు ప్రసన్నుడైన స్వామి ఒక రోజు ఆయన స్వప్నంలో సాక్షాత్కరించి అభీష్టమేమిటని అడిగాడుట.మహర్షి స్వామిని అక్కడ కొలువై ఉండమన్నాడుట.అందుకు స్వామి తన కుడి పాద ముద్రను ఆ బిల ముఖ ద్వారమున ప్రతిష్టిస్తానని చెప్పి అదృశ్య మయ్యాడట.మర్నాడు నిద్రలేచిన ఉద్దాలక మహర్షి ఆ బిల ద్వారం వద్దకు వెళ్ళి పరీక్షించగా బిల ముఖద్వారంలో స్వామి కుడి పాద ముద్ర స్పష్టంగా దర్శనమిచ్చిందట.అప్పటి నుంచీ ఆయన ఆ పాదానికి పూజలు చేస్తూ దానికి చిన్న ఆలయాన్ని నిర్మించారు.ఈ పాద ముద్ర స్వామి స్వయంగా వేసినది గనుక ఈ క్షేత్రం పవిత్ర క్షేత్రంగా అనతి కాలంలోనే ప్రసిద్ధికెక్కింది.స్వామి పాదాన్ని పూజిస్తూ భక్తులు స్వామినే పూజించినట్లు భావించేవారు. స్వామి పాదానికి అభిషేకం చేసిన జలం కింద ఉన్న బిలంద్వారా వెళ్ళి దగ్గరలోనే ఉన్న పెన్నానదిలో కలుస్తుందని,ఆ నదిలో స్నానం చేసినవారి పాపాలన్నీ హరించిపోతాయనీ భక్తులు విశ్వసించేవారు.కాలగమనంలో కొంతకాలం ఈ క్షేత్రం మరుగున పడిపోయింది.కానీ స్వామి స్వయంభువుడిగా వెలిసి,ఎంతో మంది ఋషులచేత పూజించబడ్డ పుణ్య క్షేత్రాలు శాశ్వతంగా కనుమరుగు కావు.తిరిగి ఏదోవిధంగా వెలుగులోకి వస్తాయి.తర్వాత కాలంలో క్రీ.శ. 7,8 శతాబ్దాలలో ఈ క్షేత్రం తిరిగి వెలుగు చూసింది.అక్కడికి సమీపంలో ఉన్న గొల్లపల్లె అనే గ్రామం పేరుకు తగ్గట్లే పాడి పశువుల నిలయం.ఆ గ్రామంలో ఒక తెల్ల ఆవు కొండపైగల బిల ముఖద్వారము దగ్గర క్షీరమునిచ్చి వచ్చేది.దాని యజమాని ఆవు పాలివ్వకపోవటంతో ఏమయిందా అని దిగులుపడసాగాడు.ఒక రాత్రి అతని స్వప్నంలో స్వామి సాక్షాత్కరించి ఆ పాలు తానే తాగుతున్నానని,ఆ కొండపై ఒక పుట్ట,దానిపక్కనే బిలము ఉన్నాయని,ఆ బిలము తవ్వితే తను కనబడతానని చెప్పాడు.ఆ ఆసామీ అమితాశ్చర్యంతో స్వామి చెప్పిన ప్రకారం చెయ్యగా అక్కడ జీర్ణద్ధితికి చేరిన ఆలయగోపురం,బిలము,బిల ముఖ ద్వారమున స్వామి పాద ముద్ర,కొండకింద భాగంలో నైరుతి దిశలో శ్రీ లక్ష్మీదేవి విగ్రహం కనిపించాయట.ఆ ఆలయాలను పునరుద్ధరించి, నిత్యపూజలు చేశారు.తర్వాత కాలంలో ఆ గొల్లపల్లె జాడ కూడా లేకుండా కాలగర్భంలో కలిసిపోయింది.తర్వాత 9వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడనే చోళరాజు ఆ తోవలో వెళ్తూ కాకతాళీయంగా ఈ దేవాలయాన్ని చూశారు.గోపురం ప్రాకారాలతో ఉన్న ఈ ఆలయం పాద ముద్రికపై ఆలయం ఉండటం చూసి ఆశ్చర్యపోయాడట.అప్పటికే ఈ క్షేత్రం పునరుద్ధిరంపబడింది గానీ,దానికి కారకులెవరో తెలియదు.రాజేంద్రచోళుడు అప్పటికే తంజావూరులోని బృహదీశ్వరాలయాన్ని నిర్మించాడు.ఆయన పెన్నహోబిలంలో కొండకింద ఉన్న లక్ష్మీదేవి ఆలయ గోపురాన్ని బాగుచేయించి శ్రీ నరసింహస్వామి,లక్ష్మీదేవి, భూదేవిల పంచలోహ ఉత్సవ విగ్రహాలను ఆలయానికి సమర్పించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. 15వ శతాబ్దంలో ఈ పుణ్యక్షేత్రము చాలా వైభవంతో విలసిల్లినది. క్రీ.శ.1565 విజయనగర రాజు, తుళువ సదాశివరాయలు తన దిగ్విజయ యాత్ర ముగించుకుని పెనుగొండ నుంచి రాజధాని విజయనగరానికి వెళ్తూ ఈ క్షేత్రాన్ని దర్శించాడు.కొంత జీర్ణావస్థకి చేరిన ఈ క్షేత్రాన్ని పునరుద్ధరించమని తన సామంత రాజులని ఆజ్ఞాపించాడు.అప్పుడు ఉరగాద్రి (ప్రస్తుతం ఉరవకొండ)ని పాలించే రాజ ప్రతినిధి అప్పలరాజు అయ్యంగార్, ఉదిరిపికొండ రాజప్రతినిధి ఉదిరప్ప నాయుడు ఆలయ ప్రాకారాలని,రాజగోపురాలను, గర్భగుడి గోపురాన్ని ద్రావిడ వాస్తుకళా పద్ధతుల్లో తమ ప్రభువు సదాశివరాయల పేర పునరుద్ధిరింప చేశారు.అప్పుడే అప్పలరాజు అయ్యగారి భార్య అమ్మవారి ఆలయాన్ని పూర్తిగా పునరుద్ధరింప చేసినట్లు దేవాలయంలో ఉన్న శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది. రాజ ప్రతినిధులిద్దరూ నాలుగువైపుల గోపురాలకి మెట్లు ఏర్పాటు చేశారు. వీటిలో దక్షిణ దిశలోని గోపురం కొంచెం చిన్నదిగా ఉంటుంది. ఈ గోపురం చిన్నదిగా ఉండటానికి కారణం తెలియదు.దీనిని పాలగోపురం అంటారు.ఒక గొల్ల వనిత పాలు అమ్మగా వచ్చిన డబ్బుతో ఈ గోపురాన్ని నిర్మింప చేసినదని ప్రజలు చెప్పుకుంటారు.ఉదిరప్పనాయుడు ఆలయ పునరుద్ధరణతో బాటు దాదాపు 50 అడుగుల ఎత్తున్న ఏకశిలా దీపస్తంభమును, సదాశివరాయల దిగ్విజయ యాత్రకు గుర్తుగా మరొక ఏకశిలా స్తంభమును స్వామి గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టింప చేశాడు.ఇప్పటికీ వీటిని చూడవచ్చు.ఈ దీప స్తంభములో ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అఖండ జ్యోతిని వెలిగిస్తారు.ఈ క్షేత్రంలో స్వామి ధూప,దీప, నైవేద్యాలకు,పాలనా ఖర్చుకు, రెండువేల ఎకరాలున్న పెన్నహోబిల గ్రామాన్ని సదాశివరాయలు దానం చేసినట్లు ఆలయంలో ఉన్న శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1979లో శ్రీలక్ష్మీనరసింహస్వామి పాదముద్రకు పైభాగమున శ్రీ లక్ష్మీనరసింహస్వామి శిలా విగ్రహాన్ని ప్రతిష్టించారు.అప్పటినుంచి, ఈ క్షేత్ర మహిమలు ద్విగుణీకృతమయ్యాయని భక్తులు భావిస్తున్నారు.

స్వామి వారి విశేషాలు

స్వామి కొండ కింద ఉన్న శ్రీ లక్ష్మీదేవి ఆలయంలో అమ్మవారి ముందు ఒక పుట్టు శిల ఉన్నది.దీనిని భక్తులు భూదేవిగా ఆరాధిస్తూంటారు. ఉగ్ర నరసింహస్వామి శాంతించి,చెంచు లక్ష్మితో వన విహారం చేస్తుండగా భూదేవి ఖిన్నురాలై, భూగర్భాన కృంగి పోసాగిందిట. అప్పుడు స్వామి ఆమె శిగబట్టి బయటకి లాగాడట. పుట్టుశిలకు ఒకవైపు కొప్పున్నట్లు ఎత్తుగా కనబడుతుంది.ఇక్కడే ఎత్తయిన పీఠంపై లక్ష్మీదేవిని ప్రతిష్టించారు.స్వామి పాదముద్రకింద బిలం ఉన్నది. ఈ బిల మార్గము క్షేత్రానికి పడమటదిక్కులో ప్రవహిస్తున్న పెన్నానదిదాకా ఉన్నదని భావిస్తారు.స్వామి పాదానికి అభిషేకము చేసిన జలము ఆ బిలంద్వారా వెళ్ళి పెన్నానదిలో కలుస్తుందనీ,అందుకే ఈ నదీ స్నానం సకల పాపహరమని నమ్మకం.ఈ జలం క్షేత్రానికి దిగువభాగంలో నైరుతి దిశలో ఉన్న జువ్విచెట్టు ఊడలలో ఊట జలరూపంగా ఎంతో కాలం నుంచీ ప్రవహిస్తూ బసవన్న కోనేరులో పడుతోంది.ఈ క్షేత్రానికి వచ్చే భక్తులు ఈ కోనేటిలో స్నానంచేస్తే అన్ని రకాల రుగ్మతలూ పోతాయని నమ్ముతారు.ఈ క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నంలో అప్పటి జిల్లా కలెక్టరు సోమేష్ కుమార్ నృసింహావతారం ఆవిర్భావాన్ని తూర్పు ద్వారం పక్కన రహదారికి ఎదురుగా నిర్మింప చేశారు.ఈ విగ్రహాలు దూరంనుంచే దర్శించవచ్చు.2007లో జరిగిన ఒక సంఘటన స్వామి అనంతలీలలు తెలియజెయ్యటమే గాక భగవంతుడు కుల మతాలకు అతీతుడని తెలియజేస్తుంది.ఒక ముస్లిం వ్యక్తి కుమారుడికి హటాత్తుగా రెండుకాళ్ళు చచ్చుపడి ఎన్ని వైద్యాలు చేయించినా ఫలితంలేకపోయింది.మిత్రుల సలహామీద ఆయన కొడుకుని ఎత్తుకుని,పెన్నహోబిల స్వామిని దర్శించి బసవన్న కోనేటి జలాన్ని నాలుగు వారాలు పిల్లవాడికి తాగించాడుట.అయిదవవారం అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఆ పిల్లవాడు తనంతతాను మెట్లెక్కి స్వామి దర్శనం చేసుకున్నాడని చెబుతుంటారు.

స్వామివారికి ఆకు పూజ అంటే ప్రీతి

ఇక్కడ కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ఆకు పూజలంటే బహుప్రీతి అంటారు.స్వామివారికి ఆకుపూజలు కట్టించి మొక్కులు నివేదిస్తే 41 రోజుల్లో కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.అదేవిధంగా ఉద్భవ లక్ష్మీఅమ్మవారిని ప్రసన్నం చేసుకొనే విధంగా అవివాహితులు,సంతానహీనులు పట్టువస్త్రాలను సమర్పించి కుంకుమార్చనలు చేస్తే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

భగిరి గుండ్ల ప్రాముఖ్యత

స్థానిక దేవస్థానం నుంచి రెండు కి.మీ దూరంలోఉన్న భగిరిగుండ్ల అటవీప్రాంతంలో ఉగ్ర నరసింహస్వామి వెలసి ఉన్నారు.